మనం
మహబూబ్‌నగర్
వనపర్తి - గద్వాల్ - నాగర్‌కర్నూల్
మంగళవారం | 2 | జనవరి | 2018 | పేజీలు : 16

## సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కసిరెడ్డి శుభాకాంక్షలు



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు షేక్‌హ్యాండ్ ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, డిసెంబర్01, మనంన్యూస్ :**

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పండ్లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం

మిగతా 2లో

### అందరి సహకారంతో ప్రభుత్వ పథకాలను

# ముందుకు తీసుకెళ్దాం

• జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు • జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్

**మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 1,మనం న్యూస్:**



విద్యార్థులతో కేక్‌ను కట్ చేయిస్తున్న జిల్లా కలెక్టర్

నూతన సంవత్సరం 2018సందర్భంగా జిల్లా ప్రజలకు పోయిన 2017సంవత్సరంలో ఎలా ఐతే సహకరించారో నూతన సంవత్సరంలో కూడా అలాగే సహకరించినట్లయితే ప్రభుత్వ పథకాలు ముందుకు తీసుకుపోవడానికి దోహదపడుతుందని జిల్లా ప్రజలందరికి జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం కలెక్టర్ బంగ్లాలో కుటుంబ సామేతంగా నూతన సంవత్సర కేకును జిల్లా కలెక్టర్ కట్ చేశారు కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారులు నూతన సంవత్సరం కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ నాయకులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన అధికారులు, బ్రహ్మకుమారీ, కుమారులు, మానసిక వికలాంగులు, దివ్యాంగులు, స్వచ్ఛ భారత్ వాలంటీర్స్, జిల్లా రెవెన్యూ అధికారి,ఆర్‌డివో తహశిల్దార్లు, శిశు సంక్షేమా శాఖ అధికారులు,

మిగతా 2లో



ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు డాక్టర్ ఆంజనేయగౌడ్

## సీఎంకు శుభాకాంక్షలు

**రాష్ట్ర బిసి కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయగౌడ్**

**గద్వాల మనంప్రతినిధి, జనవరి 01, మనం. న్యూస్ :**

నూతన సంవత్సరం సందర్భంగా సిఎం క్యాంపు కార్యాలయంలో బిసి కమిషన్ చైర్మన్, సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రాష్ట్ర బిసి కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయగౌడ్ సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి బిసి కమిషన్ సభ్యులతో పలు అంశాలపై చర్చించారు. ఈ ఏడాది శుభప్రదంగా విజయోత్సవంగా రాష్ట్ర పరిపాలన కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం బంగారు తెలంగాణ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులు పొందారు.

## ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఎస్పీకి శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్

2లో

### ఘనంగా పోలీస్ కార్యాలయంలో

# నూతన సంవత్సర వేడుకలు

**5 గురు ఎస్సైలకు పదోన్నతి**

**నాగర్‌కర్నూల్ క్రైమ్, జనవరి1, మనంన్యూస్ :**



కేక్‌ను కట్ చేస్తున్న జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా పోలీస్ అధికారులందరు ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్‌కు పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.జిల్లాలోని శాంతి భద్రతలను పోలీసులు కాపాడుతూ ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలో 5 గురు ఎస్సైలకు

మిగతా 2లో

## డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురి అరెస్ట్

వివరాలు 3 లో

## క్రీడలతోనే మానసిక, శారీరక దారుఢ్యం

ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

16 లో

# న్యూ ఇయర్... న్యూ జోష్..

• మార్కెట్లో సందడే సందడి • ఆయా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు
• కొత్త ఆశలతో నూతన సంవత్సరానికి వెల్‌కం
• శుభాకాంక్షల కార్డులు, కాలమానిలకు బాగా డిమాండ్




మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 1,మనం న్యూస్: కొత్త ఏడాది సందడితో మార్కెట్లో జిల్లా వ్యాప్తంగా కళకళలాడుతుంది. నూతన సంవత్సరం అంటేనే చిన్నపిల్లల నుండి వృద్దుల వరకు ఆ యొక్క ఆనందం వెల్లివిరుస్తుంది. మార్కెట్లలో క్రయవిక్రయాలను ప్రధానంగా శుభాకాంక్షల కార్డులు, కాలమానిలకు డైరీలు, పూలె బొకేలు, బాగా డిమాండ్ పెరిగింది. సందడిగా యువతీ,యువకులు ఏ షాపులో చూసినా సందడేసందడిగా కనిపించింది. నాలుగు రోజుల నుండి ఈ సందడి జిల్లా, పట్టణ కేంద్రాల్లో శుభాకాంక్షల కోసం షాపులను సందర్శిస్తూ అందమైన డిజైన్‌లో తయారు చేసిన గ్రీటింగ్ కార్డుల కోసం కొనుగోలు దారులకు మార్కెట్లో వస్తువులు దర్శనం ఇచ్చాయి. యువత 2018ని స్వాగతిస్తూ ప్రధానంగా గ్రీటింగ్ కార్డుల ద్వారా శుభాకాంక్షలు తెలుపుకునేందుకు మక్కువ చూపుతున్నారు. సెల్ ఫోన్, వాట్సాప్‌లు, ఫేస్‌బుక్‌లు ఉన్నా గ్రీటింగ్‌కార్డులకు గిరాకి మార్కెట్లో కనిపిస్తుంది. ప్రతి సంవత్సరం జరుపుకునే ఆనందానికి మించి కొత్త సంవత్సరానికి కంగొత్తగా నూతన సంవత్సరానికి పలు ఆశలతో కొత్త డిజైన్ కార్డులతో ఉన్న షాపులకు సందర్శిస్తున్నారు. కార్డులు, బొకేలు, డైరీలు క్యాలండరీలు రూ.200 నుండి రూ.500దాకా రేట్లు భారీగానే ఉన్నాయి. డైరీలు చిన్నవి నుండి పెద్దవిగా కావర్‌పేజీ చాలా అందంగా ఉండే వాటికి గిరాకీ పెరిగింది. ప్రత్యేక డిజైన్‌తో కూడిన డిజైన్లతో డైరీలు, ఆకట్టుకుంటున్నాయి. తేదీలు,రాశీఫలాలు, పర్వదినాలు ఇలా విశిష్టతలు కలిగిన క్యాలెండర్ల కోసం కొంత మంది ఉద్యోగాలు ఇప్పటికే కొనుగోళ్లు ప్రారంభించారు. ప్రకృతి చిత్రాలు, ప్రధానంగా దేవతామూర్తుల చిత్రాలతో కూడిన పలు రకమైన క్యాలెండర్లపై మక్కువ చూపుతున్నారు. వీటికి డిమాండ్ భారీగానే ఉంది. నిరంతరం జిల్లాలో శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతుంది. 2018ని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పలు రకమైన ప్రశాంతమైన జీవితం కోసం గడిపించేందుకు ఒకరికి ఒకరు తమ సందేశాలను తెలుపుకొని గ్రీటింగ్ కార్డులలో తమ చిన్ననాటి స్నేహాలను మదిలోఉంచుకొని ప్రస్తుత కాలంలో దూరదూరంలో ఉన్న అక్కాచెల్లి, ఇతర సహోదరులకు ఇలాంటివన్ని పంపుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. వారి ప్రేమానురాగాలకు వీటి ద్వారా నూతన కానుకలుగా వీటిని ఉపయోగిస్తూ తమ అనుభందాలను ఎప్పటికప్పుడు గుర్తుంచుకునేలా భందాలను మదిలో పదిలపర్చుకుంటున్నారు. ఈ వేడుకలు కుటుంబ సమేతంగా కొందరు. కళాశాల,హైస్కూల్ స్థాయిలో ఉన్న భందాలను నెమరేసుకుంటూ కొత్త ఆశలతో ప్రణాళికా బద్ధంగా ఎక్కడి వారు అక్కడ తాము సంతోషంగా ఉండాలని అభిప్రాయాలు పంచుకుంటున్నారు. దీంతో ప్రేమానురాగాలు గట్టిపడేందుకు ఈ గ్రీటింగ్ ప్రధానంగా సూత్రదారులుగా నిలుస్తున్నాయి. కొందరు ప్రేమ అప్యాయతలకు స్వీట్లు, పంక్షన్ల చికెన్, మటన్, మద్యంతో, స్వీట్ల రూపంలో కుటుంబ సమేతంగా పార్టీలను నిర్వహించుకొని తమకున్న గాడమైన సత్సంబంధాలను అలాగే ఉండేందుకు ఇలాంటివి ప్రతి ఏటా రాత్రిలలో నిర్వహించుకుంటున్నారు. తమ గత కొన్ని సంవత్సరాల నుండి ఈ రకమైనటువంటి నలుగురి నుండి 10మంది దాకా పార్టీలను ఏర్పాటు చేసుకోవడంతో ఎంతో ఆనందంగా నూతన సంవత్సరానికి వెల్‌కం పంపుతున్నామని, ప్రతి కొత్త సంవత్సరం గుర్తులను తీపి గుర్తుగా చేసుకుంటున్నామని ఆ రకమైన ఏర్పాట్లలో 2018సంవత్సరానికి ఒక కొత్త ధనంగా ఉండేందుకు నూతన వస్త్రాలతో స్వాగతం పలుకుతున్నారు. క్రిస్టమస్ జన్మదినం ముగుసిన రోజైన డిసెంబర్ చివరి రోజు రాత్రి జిల్లాలో క్రిస్మస్ సోదరులు ఎంబీసీ, క్రిస్టియన్‌పల్లి చర్చి , క్రిస్టియన్ కాలనీ చర్చిలలో, నారాయణ పేట, మక్తల్, కోస్గి, జడ్చర్ల, అడ్డాకల్, నవాబ్‌పేట, భూత్పూర్, దేవరకద్ర, నర్వ, మాగనూర్, సీసీ కుంట, దామరగిద్ద, మద్దూర్‌తదితర ప్రాంతాల్లో ఏసుక్రీస్తుకు శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరానికి వెల్‌కం పలికి కొత్త సంవత్సరంలో ప్రేమానురాగాలు పెరిగి సుఖసంతోషాలతో ప్రజలంతా తమ జీవితాలు సుఖసంతోషాలతో ఉండాలని ఒకరికి ఒకరు ఉల్లాసంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అర్ధరాత్రి అయినా క్రీస్తు సన్నిదిలో ఉండి చిన్నపిల్లల నుండి పెద్దల వరకు క్రీస్తు నామములో పండుగలను జరుపుకున్నారు. దీంతో జిల్లా అంతటా నూతన సంవత్సరానికి సంబరాల్లో మునిగింది.

## సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కసిరెడ్డి శుభాకాంక్షలు



సీఎం కేసీఆర్‌కు పండ్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

ఏర్పాటే లక్ష్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, యావత్తు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు సీఎం కేసీఆర్ పోరాటం కొనసాగించారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అహర్నిషలు కృషి చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.

## ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

గద్వాల, మనం ప్రతినిధి, జనవరి 01, మనం. న్యూస్ : జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ విజయ్ కుమార్‌ని గద్వాల మున్సిపల్ ఛైర్మన్ టి. కృష్ణవేణి రామాంజనేయులు, వైస్ ఛైర్మన్ శంకర్‌లు ఎస్పీ కార్యాలయంలో కలిసి సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుమ్మరి శ్రీను తదితరులు ఉన్నారు.

### అందరి సహకారంతో ప్రభుత్వ పథకాలను

# ముందుకు తీసుకెళ్దాం



విద్యార్థులకు బ్యాగులను అందజేస్తున్న కలెక్టర్



కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)..

సీనియర్ సిటీజన్‌లు, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. హెడ్‌మాస్టర్స్ అసోసియోషన్ నాయకులు, తదితరులు కలిసి జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ, జిల్లా శాఖ అనాధ శరణాలయం ఎనుగొండలో గల అనాధ బాలబాలికల వసతి గృహంలోని 55మంది మానసిక వికలాంగుల పిల్లలకు జిల్లా కలెక్టర్ డి. రోనాల్డ్‌రోస్, జిల్లా సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ అనురాధతో కలిసి వసతి గృహంలో ఉన్న యాభైఐదు మంది పిల్లలకు నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, రగ్గులు, దుప్పట్లు, పండ్లు, పెన్నులు వారి చేతుల మీదిగా పంపిణీ చేయడం జరిగింది. అనాధ బాలబాలికల వసతి గృహం ప్రక్కన ట్రైసమ్, డ్వాక్రా శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి గ్రామ స్థాయిలో ఉన్న మానసిక వికలాంగులకు ఇందులో 30మందికి చదువుకోవడానికి భవనం మరమ్మతులు అన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నుండి పాఠశాలను నడపడానికి తగిన ప్రణాళికలు తయారు చేసినట్లయితే జనవరిలోనే ప్రారంభ తేదిని నిర్ణయిస్తామని దీనికి సంబంధిత పూర్తిస్థాయి నివేదికలు తయారు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ భాస్కర్, అడిషనల్ ఎస్పీ, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అద్యక్షులు నటరాజ్ గాంధీ, అనాధ బాలల ఆవాస వసతి గృహం సూపరిటెండెంట్ వరలక్ష్మి, విద్యావ్యాలంటరీలు, ఎఎన్‌యంలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)..

సీఐ లుగా పదోన్నతి కల్పించారు. పదొన్నతి పొందిన వారిలో వెంకట్‌రెడ్డి( నాగర్‌కర్నూల్), జాహంగీర్(అమ్రాబాద్), బాబ్యానాయక్(సిద్దాపూర్), కనకయ్య(నాగర్‌కర్నూల్), అనుదీప్(అచ్చంపేట)లు ఉన్నారు. ప్రమోషన్ వచ్చిన వారికి ఎస్పీ పదొన్నతి చిహ్నాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పదొన్నతులు పొందిన



వారికి బాధ్యతలు, గౌరవం పెరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, కల్వకుర్తి, అచ్చంపేట డిఎస్పీలు ఎస్పీ ఎల్.సి నాయక్, రవికుమార్‌లు,జిల్లాలోని అందరు సిఐలు, ఎస్సైలు,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నెలవుగా మారిన ట్రాన్స్‌ఫార్మర్



కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

వనపర్తి న్యూటౌన్, జనవరి 1, మనం న్యూస్ః గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదాలకు నిలయంగా మారాయి. గ్రామం నడిబొడ్డునా ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో ఎలాంటి కంచె లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడంతో ఎప్పుడు ప్రమాదం ముంచుకోస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. వనపర్తి మండలం రాజనగరం గ్రామం నడిబొడ్డున ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. పక్కనే అంగన్‌వాడీ భవనం ఉంది. ఇరువైపుల రోడ్డు ఉండడంతో ప్రజలు ఎప్పుడు తిరుగుతూ ఉంటారు. కానీ అధికారులు, ప్రజాప్రతి నిధులు పట్టించుకోకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. ఒకనొక సందర్భంలో షాట్ సర్యూ్యకట్ ఏర్పడి విద్యుత్ తీగల నుండి మెరుపులు పడిన సందర్భంలో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు అంధకుండా పైకి ఏర్పాటు చేయకుండా కింద అందరికి అందే విధంగా ఉండడంతో ప్రమాదంగా మారింది.

కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌ను కంచె ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చుడవల్సిన బాద్యత ప్రజాప్రతి నిధులకు, అధికారులకు ఉంది. కానీ నిర్లక్ష్యం వహిస్తూ కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్ గురించి పట్టించు కోకపోవడంతో పలు విమర్శలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికైన స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రోడ్లు, కాలనీలు గుంతలుగా మారుతున్న వైనం

**– ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



పంజుగుల గ్రామంలో నల్లా కనెక్షన్ అనంతరం గుంతను పూర్తిగా పూడ్చని వైనం

కల్వకుర్తిటౌన్, జనవరి01, మనంన్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా తాగునీటి సమస్యను తీర్చే క్రమంలో మిషన్ భగీరత పేరుతో ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని విరివిగా కొనసాగిస్తుంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో నల్లాల కనెక్షన్ కోసం తీసే గుంతలు, కాలువలను పనుల అనంతం తిరిగి గుంతలు, కాల్వలు పూడ్చకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ ఇండ్లలోకి వెళ్లేందుకు సైతం కాలువ, గుంతలను దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామీణ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని పంజుగుల గ్రామంలో నల్లా కనెక్షన్ పనులు జోరుగా కొనసాగుతున్నాయి, అయితే గుంతలను పూడ్చకపోవడంతో ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లే తాము సాయంత్రం అనంతరం ఇంటికి తిరిగి వచ్చి చూస్తే ఇంటి ముందు పూర్తిగా గుంతలు ఉంటున్నాయని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పంజుగుల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నల్లా కనెక్షన్ల కోసం తీసిన గుంతలను ఖచ్చితంగా పనుల అనంతరం తిరిగి పూడ్చేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మున్నూర్‌కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్‌రూరల్, జనవరి01, మనంన్యూస్ః నాగర్‌కర్నూల్ జిల్లా మున్నురుకాపు ఫంక్షన్ హల్‌లో నూతన సంవత్సర మున్నురుకాపు క్యాలెండర్ మున్నూరు కాపు జిల్లా సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి సమాజ సేవలో ముందుండి రాబోయే రోజుల్లో అన్నికార్యక్రమాలు చేపట్టాలని సంఘాన్ని అందరం కలిసి బలపర్చు కోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి తీగల జనార్దన్ , సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రాములు, పాలమూరు యాదయ్య,కానపురం సత్యం, లక్ష్మినారాయణ, గబ్బి సత్యం, యువజన విభాగం అధ్యక్షులు పాలమూరు రాము, ఉపాధ్యక్షులు జంగిటి విష్ణు, ప్రధాన కార్యదర్శి ముఖేష్, పాలమూరు శివ, గిరి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు

## టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు..వడ్డెపల్లి శ్రీనుకు శుభాకాంక్షలు



వడ్డెపల్లి, జనవరి 01, మనం. న్యూస్ : టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్డెపల్లి మండలం వైస్ ఎంపిపి శ్రీనివాసులుకు మండల నాయకులు, కార్యకర్తలు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నివాసంలో కేక్‌కట్ చేసి కొత్త సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. వడ్డెపల్లి, రాజోలి మండలాల నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపిటిసిలు, అభిమానులు అధిక సంఖ్యలో వైస్ ఎంపిపి ఇంటికి చేరుకొని నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని ఆయనను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బుడమొర్సు, పచ్చర్ల గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంత మనలోనే : సర్పంచు విజయేందర్‌రెడ్డి




ప్రార్థన మందిరంలో మాట్లాడుతున్న సర్పంచు

మదనాపురం,జనవరి1, మనంన్యూస్ః రామ్, రాబర్టు, రహీమ్ అంత మనలోనే ఉన్నారని అజ్జకోలు సర్పంచు విజయేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆ గ్రామంలో బెతేలు ప్రార్థన మందిరంలో నూతన సంవత్సరం సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ జాతి మనుషుల జాతి అని సమానత్వంతో కలిసిమేలిసి జీవించాలని, దైవమార్గంలోని మంచిని ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఏసుక్రీస్తు ప్రార్థనలు శాంతికి మార్గమని ప్రతి ఒక్కరు ఆచారించదగ్గ అని ఆయన అన్నారు. ప్రార్థన మందిరం ఫాస్టర్ సుంధర్ సునిత ధంపతులు సర్పంచును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండన్న, కురుమూర్తి, బాలరాజు, మహేష్, గౌరి, రత్నం, శ్రీను, అలివేల తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురి అరెస్ట్



డ్రంక్‌అండ్‌డ్రైవ్‌ను నిర్వహిస్తున్న పోలీసులు

మఖ్తల్ జనవరి1,మనం న్యూస్ః న్యూ ఇయర్ సంబరాల నేపథ్యంలో ఆదివారం రాత్రి మక్తల్ పట్టణంలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ పరీక్షల్లో భాగంగా ఆరుగురు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని, ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం సెలవుదినం ఉండటంతో మంగళవారం వారిని కోర్టులో హాజరుపరుస్తామన్నారు. డ్రెంకన్‌డ్రైవ్‌లో దొరికిన వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశముందని తెలిపారు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడుపరాదని సూచించారు.


## సైదులును పరామర్శించిన సర్పంచు గణేష్‌గౌడ్



ఆసుపత్రిలో సైదులును పరామర్శిస్తున్న సర్పంచు

గోపాల్‌పేట,జనవరి1,మనంన్యూస్ః గత వారం కిందట రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన సామౌని సైదులును మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్నేహ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సైదులును సర్పంచు గుండ్రాతి గణేష్‌గౌడ్ సోమవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో వార్డు సభ్యులు ఉపేందర్‌యాదవ్, నాగరాజు, కొత్తకోట దేవన్న, పరుశురాములు, మాజీ విద్యాకమిటీ చైర్మన్ కురుమయ్య తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో గడ్డి వాము దగ్ధం



బొమ్మరాసిపల్లిలో దగ్దమైన గడ్డివాము

ఊర్కొండ, డిసెంబర్01, మనంన్యూస్ : విద్యుత్ ప్రమాదం చోటు చేసుకోని గడ్డి వాము దగ్దమైన సంఘటన మండల పరిధిలోని బొమ్మరాసిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. బొమ్మరాసిపల్లి గ్రామానికి చెందిన మండ్ల రామస్వామి అనే రైతు గడ్డివాము 11 కేవీ వైర్లు తెగి పడటంతో గడ్డివాము పూర్తిగా దగ్దమైంది. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం

● మహిళలకు ఉపాధి కల్పించిన ప్రభుత్వం

నవాబ్‌పేట జనవరి 1,మనం న్యూస్ః తెలంగాణ ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రతిష్ఠాత్మకంగా కృషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలు కూడా అభివృద్ధి చెందాలనే భావనతో గ్రామస్థాయిలో కుట్టు మిషన్ కేంద్రాలతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా శిక్షణ కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. మండల కేంద్రంలోని స్థానిక మహిళలకు ఉపాధి కల్పించేలా నెహ్రూ యువజన పథకం కింద కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎంపీపీ శ్రీనయ్య, మాజీ ఎంపీపీ మాడెమోని నర్సింహులు, టీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని వాటిని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రతాప్, నాగిరెడ్డి, యాదయ్య, శేఖర్‌రె డ్డి, గోపాల్, సర్పంచ్ వీరప్ప, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కుట్టు మిషన్ కేంద్రాన్నిప్రారంభిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

## నేడు మాటమారయ్య మహాస్వామి 150వ జయంతి వేడుకలు

మక్తల్ జనవరి 1,మనం న్యూస్ః మక్తల్ పట్టణంలోని స్థానిక నల్లజానమ్మ ఆలయంలో శ్రీశ్రీ మాటమారయ్య మహాస్వామి 150వ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కాంత్‌కుమార్, రామన్‌గౌడ్, మిషన్ కార్తీక్ తెలిపారు. వేడుకలు రాయిచూర్‌లోని నీలిగిరి సాలిమఠం సూగురయ్య మహా స్వామి హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారికి మహాఅభిషేకం, పుష్పార్చన, మహామంగళహారతి, పుష్పార్చన అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.


## నేడు గ్రామసభ

మక్తల్ జనవరి 1,మనం న్యూస్ః మక్తల్ గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం సర్పంచ్ భాగ్యచంద్రకాంత్‌గౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఈవో శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సభలో భాగంగా గత సమావేశపు తీర్మానాలతో పాటు అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు ఆదాయ వ్యయాలు , గ్రామంలో మరుగుదొడ్లపై చర్చ, ఇతర అంశాలపై అధ్యక్షుల వారి అనుమతితో చర్చించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని స్థానికులు పెద్ద ఎత్తున హాజరై గ్రామసభను విజయవంతం చేయాలని కోరారు.

## సాయిజ్యోతి పాఠశాలలో ఘనంగా వేడుకలు

మక్తల్ జనవరి 1,మనం న్యూస్ః మక్తల్ పట్టణంలోని సాయిజ్యోతి పాఠశాలలో సోమవారం న్యూఇయర్ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకటయ్య మాట్లాడుతూ కొత్త ఏడాది ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కోరుకున్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివితేనే అద్భుతాలు సృష్టించగలరని అభిప్రాయపడ్డారు. పదో తరగతి విద్యార్థులు అద్భుతంగా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింహులు, పవన్,సంగీత తదితరులు పాల్గొన్నారు.

## పోల్కంపల్లి గ్రామంలో బలిచక్రవర్తి నాటకం



నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు హూలిహమత్, ఎడ్డెల, గోపాల్

వంగూరు, ( మనంన్యూస్ )జనవరి 01 : వంగూర్ మండ లంలోని పోల్కంపల్లి గ్రామంలో నూతన సంవతసరం వేడుకల్లో భాగంగా డీజేపాటలతో కాకుండా తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా బలి చక్రవర్తి ఆట ద్వారా పోల్కంపల్లి గ్రామ ప్రజలను ఎంతగానో అనందింపచేశారు. కళాకారులు మాట్లాడుతూ మన సంస్కృతి మరిచిపోయి సినిమా పాటలతో ఉర్రూతలూగి పోతున్నా యువతకు మేమిచ్చే చిన్న సందేశమని అందులోని బాగంగానే ఈ ఆట మన గ్రామంలో ప్రదర్శించడం జరిగిందన్నారు. మా ఆట ఎక్కువ సంఖ్యలో చూసి మమ్ముల ఆనందింప పరిచినట్లు పోల్కంపల్లి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు తున్నామన్నారు. అదేవిధంగా పోల్కంపల్లి గ్రామ ప్రజలు ఇష్టిలాగా కళాకారులను అధిక సంఖ్యలో పాల్గొని ఆనందింప చేసినందుకు గాను ముందు ముందు ఇలాంటి ఆటలు ఎన్నో ఆడడానికి శుభ సూచకం అన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

శ్రీరంగాపురం,జనవరి1,మనంన్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కొత్త సంవత్సరం కానుకగా రైతులకు నిరం తర విద్యుత్‌ను ఇచ్చి రైతుల కష్టాలను తీర్చిన రైతు బంధావుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ధన్యవాదాలు తెలిపిన ఉమ్మడి మండలాల రైతులు, టీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గౌనిబుచ్చారెడ్డి, వైస్ చైర్మన్ విశ్వరూపం, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు శంకర్‌నాయుడు, ముస్తాక్, మండల కో-ఆప్షన్ సభ్యుడు రామన్‌గౌడ్, గోపాల్‌యాదవ్, వెంకటయ్య, గౌడ్‌నాయక్, షేక్‌రెడ్డి, మాసన్ననాయుడు, రాజు, ఉమ్మడి మండల గొర్రెల కాపరుల అధ్యక్షులు రాజశేఖర్‌యాదవ్, సిద్ధు, రాములు, వేణు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన నవాబ్‌పేట

– భక్తిశ్రద్ధలతో మహాపడిపూజ



అయ్యప్ప పల్లకి సేవలో భక్తులు

నవాబ్‌పేట జనవరి 1మనం న్యూస్ః మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి మహాపడిపూజకు అయ్యప్ప నామస్మరణం మార్మోగింది. భక్తిశ్రద్ధలతో నవాబ్‌పేట మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహాపడిపూజ నిర్వహించారు . అయ్యప్ప భక్తిభావాలను తిలకించడానికి మండల ంలో నుండి వివిధ గ్రామాల ప్రజలు భక్తులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ , వివిధ పార్టీల నాయకులతోపాటు భక్తులు అధికంగా రావడంతో నవాబ్‌పేట మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇది ఇలా ఉండగా నవాబ్‌పేట మండల కేంద్రంలోని ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు అయ్యప్ప పల్లకి సేవను ఊరేగింపుగా చేశారు. అనంతరం మహాపడి పూజలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి దాతలు సహకారంతో భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనయ్య, జెడ్పిటిసి ఇందిరా శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మాడెమోని నర్సింహులు, మార్కెట్ చైర్మన్ రవీందర్‌రెడ్డి ఆంజనేయులు, గోపాల్, భాస్కర్, కర్ణకోట భాస్కర్, రాజేశ్, నర్సింహులు, మల్లేష్‌యాదవ్, వెంకటేష్, గురుస్వాములు, జంగయ్య, వెంకటేష్‌స్వామి, నర్సింహులు, తదితర భక్తులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక

స్వచ్ఛందంగా స్వచ్ఛభారత్






నూతనభవన నిర్మాణ సంఘం

వంగూరు, ( మనంన్యూస్ )జనవరి 01 : భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నిక మండల పరిధిలోని సర్వారెడ్డిపల్లి భవన నిర్మాణం సంఘంను సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులు స్వలబ్, కార్యదర్శి శంకర్; కమిటీ సభ్యులు కృష్ణ, జగన్, రమేష్, అశోక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ :** భవన నిర్మాణ కార్మిక సంఘం సర్వారెడ్డి పల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శంకర్,శ్రీనివాస్, సి.అశోక, ఎ.రాములు, పి. రామచంద్రం, బి.రమణ, రూప్లా, పి. ఈదమయ్య , కమిటీ సబ్యులు పాల్గొన్నారు.

## గుంతలతో అవస్థలు పడుతున్న గ్రామస్థులు



గుంతలను తవ్వి మధ్యలో వదిలేసిన దృశ్యం

శ్రీరంగాపురం,జనవరి1,మనంన్యూస్ః శ్రీరంగాపురం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనుల్లో భాగంగా ఆయా గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలనే సదుద్దేశంతో చేపట్టిన ఈ యొక్క పనులు గ్రామాలలో సీసీరోడ్లు, ఇతరాత్ర రోడ్లు గుంతలమయం చేసి పనులను ప్రారంభించకపోవడంతో తవ్విన గుంతలతో గ్రామాలలో వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ప్రతినిత్యం ఇలాగే జరుగుతుందని గ్రామస్తులు అంటున్నారు. తవ్విన గుంతలను పైపులైన్ ఏర్పాటు చేసి గుంతలను వెంటనే పూడ్చాలని లేకపోతే ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతాయని గ్రామస్తులు అంటున్నారు.

## జోరందుకున్న యాసంగి వరిసాగు

కెఎల్ఐ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు సాగునీరు

వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు

పెద్దమందడి,జనవరి1,మనంన్యూస్ః మండల పరిధిలోని మనిగిళ్ల, జగత్‌పల్లి గ్రామాల మధ్య ఉన్న వెంకన్నచెరువు, సోడచెరువు వెనుక లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు విడుదల అవుతుండడంతో చెరువు, కుంటలలో సమృద్ధిగా నీరు ఉండడంతో రెండు గ్రామాల రైతులు యాసంగి పంట సాగుకు ఆయకట్టు రైతులు వరి సాగు కోసం తమ వ్యవసాయ పొలాలను వరినారు సిద్ధం చేసుకుంటున్నారు. రైతులు పంట పెట్టుబడులకు ప్రయివేట్ ఫైనాన్స్‌ల ద్వారా అప్పు తెచ్చుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు. చెరువు వెనుక 500 ఎకరాల వరి పంట సాగు చేసుకుంటున్నారు.



వరి నారును నాటు వేస్తున్న కూలీలు

# మహనీయులను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

## అన్ని వర్గాల సంక్షేమమే ఆశయ సాధన సమితి లక్ష్యం

## మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన వ్యవస్థాపకులు రాములు

ఇటిక్యాల జనవరి 01 మనం న్యూస్ : భారతదేశ మహనీయులను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్ని వర్గాల సంక్షేమం కోసమే మహాత్మాపూలే, అంబేద్కర్ జగ్జీవన్‌రాం, ఆశయ సాధన సమితి లక్ష్యంగా పని చేస్తుందని వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లం రాములు అన్నారు. మండల పరిధిలోని శివనంపల్లిలో సోమవారం రోజు మహాత్మాగాంధీ జాతిపిత గాంధీజీ విగ్రహావిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ శ్రీ వీరాంజనేయ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహ ఏర్పాటు కోసం కట్ట నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించారు. నిలువెత్తు గాంధీ విగ్రహాన్ని రూ.40వేల విలువ గల ఆశయ సాధన సమితి వ్యవస్థాపకులు రాములు విగ్రహ దాత ముందుకు వచ్చారు. అనంతరం గాంధీ విగ్రహాన్ని స్థానిక సర్పంచు సులోచనమ్మ, ఎంపీటీసీ జనార్ధన్‌రెడ్డి, ఎంఈఓ రాజు, స్థానిక నాయకుడు సల్వారెడ్డిల ఆధ్వర్యంలో రాములు గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్ముల ఆలోచనా విధానం అమలు చేసేందుకు గ్రామీణ ప్రాతాల్లోని యువత ముందుకు రావాలని సమాజం ఐక్యత దిశగా అడుగులు వేయాలని, అన్ని కులాల ఐక్యమత్యం ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలందరూ సమానంగా జీవించాలన్నదే ఆశయ సాధన లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలు కనీస అవసరాలను తీర్చేందుకు సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా ఈ సంస్థ పని చేస్తుందన్నారు. ఇప్పటి వరకు ఎన్నో పనులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధించిందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు ప్రభుత్వం వేతనాల రూపంలో ప్రజలు కడుతున్న పన్నుల వల్లే వేతనాలు అందుతున్నాయని వివరించారు. సమాజం కోసం రుణం తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతోనే సామాజిక సేవ కార్యక్రమాలు ఆశయ సాధన సమితి పని చేస్తుందని, అలంపూర్ నియోజకవర్గంలో ఆశయ సాధన సమితి చాపకింద నీరులా విస్తరిస్తుందని, అవకాశంవస్తే వచ్చే ఎన్నికల్లో పేద ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి రావచ్చునని ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజు, వెంకట్రామయ్యశెట్టి, వెంకట్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, హెచ్‌ఎం కులాయప్ప, ఆశయ సాధన సమితి మండల ఇంచార్జీ రాజు, మండల గౌరవ అధ్యక్షులు నాగరాజు, అధ్యక్షులు బాలీశ్వర్, ఉపాధ్యక్షులు షఫి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింహులు, గ్రామ యువజన సంఘ సభ్యులు శ్రీను, దినేష్, షఫి, పరశరాముడు, వేణు, మద్దిలేటి, గోపాల్, రవికుమార్, పెద్దదిన్నె జయసింహయ్య తదితరులు పాల్గొన్నారు.



శివనంపల్లిలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆశయ సాధన సమితి అద్యక్షులు

## కళారూపంలో అలరించిన కళాకారులు

ఇటిక్యాల జనవరి 01 మనం న్యూస్ : మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి ప్రజలను ఉత్తేజపరిచేందుకు గాను శ్రీ లక్ష్మివెంకటేశ్వరస్వామి నాట్యమండలి వారిచే కళాకారులు కళారూపంలో అలరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా గొప్ప ఫౌరాణిక నాటక ప్రదర్శనలు ఇచ్చారు. ఇందులో పడక సీనులో పెద్దదిన్నె గ్రామానికి చెందిన అర్జునుడి వేషాధారణలో నారాయణ, దుర్యోదుని వేషాదారణలో మద్దిలేటిలు, గయోపాఖ్యానం (యుద్దసీను) పెద్దదిన్నె గ్రామానికి చెందిన నాగులు, శ్రీకుష్ణుడు వేషాదారణలో వేసి ప్రజలను ఉత్తేజపరిచారు. ఆయా సీనుల వేషాదారణలో పౌరాణిక నాటకానికి హాజరైన భక్తులను అలరింపజేశారు. అంతేకాక సత్యహరిచంద్ర వారనాసి సీను వేషాదారణలో చంద్రమతి వేషాదారణలో కర్నూల్‌కు చెందిన రాధిక తన వ్యాక్యాత్యుర్యంతో హాజరైన భక్తులకు కనువిందు కలిగేలా తన పాత్రను పోషించారు. దీంతో సభకు హాజరైన ప్రజలు గొప్ప పౌరాణిక నాటకాన్ని చూసి ఆనందంగా గడిపారు. గ్రామ సర్పంచు శ్రీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి, గ్రామస్తుల సహకారంతో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజలను ఉత్తేజపరిచేందుకు తమకు ఉన్న కళను కళారూపంలో చూపించేందుకు గాను పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించినట్లు నారాయణ, మద్దిలేటి, నాగులు తెలిపారు. పడక సీను, కర్ణ రహస్యం, సుభద్రరాయబారం, గయోపాఖ్యానం, భవాణి చింతామణి, శ్రీ రామాంజనేయ యుద్ధం, సత్యహరిచంద్ర (వారణాసి సీను) సత్యహరిచంద్ర (కాటి సీను)ను వేసి తెల్లవారుజాము వరకు నాటకాన్ని ప్రదర్శించారు. ఇందులో సుమారు 20మంది వరకు కళాకారులు పాల్గొని కళను ప్రదర్శించగా సంగీతం మురళీధర్‌చారి, రాఘవేంద్రచారి, తభల కాల శ్రీనివాసులు, ఆహార్యం శ్రీ చెన్నకేశవ డ్రస్ కంపెనీ వారు సహకరించారు.



పౌరాణిక నాటకంలో అర్జునుడి, దుర్యోదనుడు వేషాదారణలో పెద్దదిన్నె కళాకారులు

## సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు



కల్వకుర్తిలో వివరాలు విల్లడిస్తున్న బీసీ సబ్‌ప్లాన్ మండల అధ్యక్షులు భీమేశ్వర్

కల్వకుర్తిటౌన్, జనవరి01, మనంన్యూస్ : దేశంలోని మొదటి ఉపాధ్యాయులిగా చెప్పుకునే సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా బీసీ సబ్‌ప్లాన్ తాలూకా కమిటీ ఆద్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు బీసీ సబ్‌ప్లాన్ మండల అధ్యక్షులు భీమేశ్వర్ తెలిపారు. వ్యాసరచన పోటీల్లో భాగంగా నేడు కల్వకుర్తి తాలూకా పరిధిలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించాలని భీమేశ్వర్ తెలిపారు. ఆయా పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి, ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఈనెల 3న కల్వకుర్తిలోని మహాత్మ జ్యోతిభాపూలే రెసిడెన్షియల్ పాఠశాల ఎదురుగా ఉన్న బీఈడీ కళాశాలలో అంతిమ పరీక్ష నిర్వహించునున్నట్లు తెలిపారు. తాము నిర్వహించే పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులతో పాటు, జ్ఞాపికలు అందజేయనున్నట్లు భీమేశ్వర్ పేర్కొన్నారు. సావిత్రి బాయి పూలే జీవిత చరిత్ర అనే అంశంపై నిర్వహించనున్న వ్యాసరచన పోటీలకు 50 మార్కుల ప్రశ్నాపత్రంతో నిర్వహించనున్నట్లు, తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు వేర్వేరుగా పరీక్షలు నిర్వహించనున్నట్లు భీమేశ్వర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా పాఠశాలలకు చెందని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని బీసీ సబ్‌ప్లాన్ మండల ప్రధాన కార్యదర్శి లింగమయ్య, ఉపాధ్యక్షులు రమేష్‌చారి, యువజన సంఘాల అధ్యక్షులు పాండుగౌడ్ తదితరులు పేర్కొన్నారు.

## అంధ విద్యార్థులకు బ్రెయిలీ పలకలు పంపిణీ

గద్వాల, మనం ప్రతినిధి, జనవరి 01, మనం. న్యూస్ : జోగుళాంబ గద్వాల జిల్లాలోని అంధుల పాఠశాల విద్యార్థులకు కౌన్సిలర్ జీఎల్ చందు మాదిగ, అంధుల పాఠశాల కరస్పాండెంట్ రంగన్న, సహదేవ్, శివలు బ్రెయిలీ లిపి పలకలను సోమవారం పంపిణీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే డి.కె. అరుణ భరత సింహారెడ్డి తరపున అంధుల పాఠశాలలో 50 పలకలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. విద్యార్థులు చదువుల్లో రాణించేందుకు కృషి చేయాలని వారు కోరారు. విద్యార్థులు పలకల పంపిణీతో సంతోషం వ్యక్తం చేశారు.



బ్రెయిలీ లిపి పలకలను పంపిణీ చేస్తున్న దృశ్యం

## దినఫలం (జనవరి 2)

**మేషం** (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

**వృషభం** (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

**మిథునం** (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

**కర్కాటకం** (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

**సింహం** (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

**కన్య** (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

**తుల** (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

**వృశ్చికం** (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

**ధనస్సు** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధు మిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

**మకరం** (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

**కుంభం** (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

**మీనం** (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.



# సిపిఎస్ రద్దు కోసం ఐక్యంగా పోరాడాలి

### రోడ్డునపడుతున్న ఉద్యోగుల కుటుంబాలు
### ఉద్యోగ, ఉపాధ్యాయులు కలిసి రావాలి
### టిఎస్‌సిపిఎస్ ఇయు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు

అలంపూర్, జనవరి 01, మనం. న్యూస్ : పదవీ విరమణ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ రాకుండా మన జీవితాలకు ప్రమాద కరంగా ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఐక్యంగా పోరాడాలని టిఎస్‌సిపిఎస్ ఇయు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఈ నెల 7న గజ్వేల్‌లో ప్రారంభమయ్యే అయుత ధర్మ దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ... పట్టణంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులతో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. తహసీల్దార్, ఎంపిడిఓ, ఏఓ కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులతో, ఉపాధ్యాయులతో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. అన్నీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తమ మద్దతును ప్రకటించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పెన్షన్ పొందడం ప్రతి ఉద్యోగి హక్కు అని కోర్టు తెలిపిన మార్గదర్శకాల ప్రకారం సిపిఎస్ ఉద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాలనలో



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు విష్ణు



సిపిఎస్ ఉద్యోగులతో సమావేశమైన రాష్ట్ర నాయకులు, తహసీల్దార్

భాగస్వాములుగా ఉంటూ... పని ఒత్తిడికి గురౌతూ.. ప్రజలకు ఉద్యోగులు ఎన్నో సేవలు చేస్తున్నారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత పింఛన్ సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమన్నారు. సిపిఎస్ విధానం వల్ల 1980 పాత పెన్షన్ విధానాన్ని కోల్పోతున్నామని అన్నారు. రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు 1.27 లక్షల మంది ఉన్నారని వారికి కూడా పాత పెన్షన్ విధానం కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో 285 మంది ఉద్యోగులు చనిపోతే సిపిఎస్ విధానం వల్ల ఆ కుటుంబాలు పింఛన్ లేక ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని వాపోయారు. సిపిఎస్ విధానం లోప భూయిష్టంగా ఉందన్నారు. బంగారు తెలంగాణ సాధన కోసం భాగస్వాములౌతున్న సిపిఎస్ ఉద్యోగులకు న్యాయం జరిగేలా పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అయుత ధర్మ దీక్షను విజయవంతం చేసేందుకు జోగుళాంబ గద్వాల జిల్లాలోని సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. అంతకు ముందు తహసీల్దార్, ఎంపిడిఓ, ఏఓ కార్యాలయాల్లో వీఆర్వోలతో, పంచాయతీ కార్యదర్శులతో, ఉపాధ్యాయులతో తహసీల్దార్ డి. లక్ష్మి, సిపిఎస్ రాష్ట్ర నాయకులు సమావేశం అయ్యారు. సమావేశంలో టిఎస్‌సిపిఎస్ ఇయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు జి. నాగరాజు, మండల అధ్యక్షులు కృష్ణ, కార్యదర్శి మద్దిలేటి, నాయకులు అయ్యన్న, మనోహర్, గోపాల్‌రెడ్డి, సూపరింటెండెంట్ మద్దిలేటి, ఆర్‌ఐ సురేష్ కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ

మఖ్తల్ రూరల్ జనవరి 1,మనం న్యూస్: మండలంలోని పంచలింగాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి సోమవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. మొదట సర్పంచ్ బుడ్డమ్మ కొబ్బరికాయలు పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. ఇక నుంచి ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతిని గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. అంబేద్కర్ దళితుల కోసం ఎంతో శ్రమించారన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో నేటి యువత నడుచుకున్నట్లు అభివృద్ధిలో ముందుకు దూసుకుపోవడం ఖాయమన్నారు. దళితుల కోసం ఎనలేని కృషి చేసిన మహాగొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకున్నప్పుడే ఆశయ సాధనకు కృషి చేసిన వారమవుతామన్నారు. చిన్న రాష్ట్రాలు ఏర్పడితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్న భావన ఆనాడే అంబేద్కర్ చెప్పారని గుర్తు చేశారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే రాష్ట్రం కోసం పోరాడి తెలంగాణ సాధించుకున్నామని వివరించారు. అలాగే ఆయన చూపిన బాటలోనే ప్రభుత్వాలు కూడా నడుచుకోవాలని సూచించారు. దళిత వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన అంబేద్కర్ పేదల గుండెల్లో దేవుడుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్, కర్ని, చిట్యాల, పారేవుల, గ్రామాల నుంచి యంఆర్పియస్ నాయకులు హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి భూదానం చేసిన జనార్ధన్‌గౌడ్, సువ్వన్నగౌడ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు వెంకటప్ప, తాలుక అధ్యక్షుడు నారాయణ, మండల అధ్యక్షుడు అర్జున్‌రాజ్, గ్రామస్తులు మాజీ సర్పంచ్ చంద్రుడు, గురునాథ్‌రెడ్డి, నాగేష్‌యాదవ్, ఆనంద్, కుర్మన్న, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

# ఏసుక్రీస్తు బోధనలు సమాజానికి ఎంతో ఉపయోగకరం



క్రీస్తు బోధనలను తెలియజేస్తున్న చర్చీ ఫాస్టర్ హ్యాపిపాల్

అమరచింత, జనవరి1, మనం న్యూస్ : ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచశాంతికి ఎంతో ఉపయోగపడుతాయని యంబి కర్మెల్ చర్చీ ఫాస్టర్ హ్యాపిపాల్ తెలిపారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని యంబి కర్మెల్ చర్చీ ఆవరణలో నూతన సంవత్సర వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫాస్టర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు కృపవల్ల మానవులు సుఖసంతోషాలతో జీవనాన్ని సాగిస్తున్నారని, సమాజంలో మానవులందరూ సోదరభావంతో ఐక్యంతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. చర్చీలో ఏసుక్రీస్తు ప్రభువుకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా చర్చీ యూత్ ఆధ్వర్యంలో యువకులకు క్రీడలను నిర్వహించి బహుమతులను అందజేశారు. శాంతియుతంగా ఉండాలని ప్రభువు చెప్పారన్నారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా తమ పాపముల నుంచి తొలగించే దేవుడు ఏసు అన్నారు. ఆయన సన్మార్గంలో నడుచుకున్నప్పుడే సుఖ సంతోషంగా ఉంటారన్నారు. చేసిన తప్పులను ఏసుప్రభువు చెప్పుకున్నట్లయితే తమ తప్పులనుంచి తొలగించి వారికి విముక్తి కలిగిస్తాడని పేర్కొన్నారు. బైబిల్‌లో చెప్పిన విధంగానే ప్రపంచంలో నేడు జరుగుతుందని, ఆయన చెప్పినవన్ని కూడా బైబిల్‌లో పొందు పరిచి ఉందని అన్నారు. బైబిల్‌ను పవిత్ర గ్రంధంగా భావించుకున్నట్లయితే ఏసు ప్రభు వారికి అండగా ఉంటాడని పేర్కొన్నారు. ప్రార్థన మందిరంలో క్రైస్తవ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బైబిల్ సారాంశను పాటిస్తూ ప్రార్థనలు చేశారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చీ ఫాస్టర్స్ జె.ఎం.ఎల్ రాజు, జె.మార్టిన్ లూథర్, జానీస్తు, మహిపాల్‌లు పాల్గొన్నారు.

# ఎరువులకూ ఆధార్ అనుసంధానం చేయాలి

- రైతులకు ఎరువులు అందితేనే రాయితీ
- అక్రమాలకు చెక్
- జిల్లాలో 166దుకాణాలకు ఈపాస్ మిషన్లు
- అగ్రికల్చర్ జేడీఏ సుచరిత

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 1,మనం న్యూస్: ఎరువుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్‌ను లింక్ చేసిందని రైతులందరు ఆధార్ అనుసందానం చేసుకొని ఎరువులను సబ్సిడీల్లో తీసుకోవాలని మహబూబ్‌నగర్ జేడీఏ సుచరిత తెలిపారు. రైతులు విచ్చలవిడిగా పర్టిలైజర్స్ వాడుతుండడంతో పర్యావరణానికి హాని కలిగిస్తుందన్నారు. నెల 1 నుండి జిల్లాలో ఆన్‌లైన్ విధానం కొనసాగిందని , జిల్లాలో రైతులు ఎరువులకు కొనాలంటే తప్పని సరిగ్గా ఆధార్‌కార్డు నెంబర్లను ఎంట తీసుకెళ్లాలన్నారు. జిల్లాలో 166ఎరువుల విక్రయ దుఖానాలు ఉండగా వాటికి వ్యవసాయ శాఖ ఈ పాస్ మిషన్లను ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. డీలర్లకు ఈ మిషన్లపై ప్రత్యేక శిక్షణను ఇచ్చామని, ఆన్‌లైన్ విధానంపై వ్యవసాయ శాఖ రైతులకు సదస్సులు ఏర్పాటు చేసి వారి సందేహాలను నివృత్తి చేస్తున్నామని అన్నారు. దీని వల్ల ఏ రైతులకు ఎలాంటి ఎరువులు వినియోగిస్తున్నామనే విషయాన్ని



తెలుసుకోవడానికి సులభంగా ఉంటుందన్నారు. అన్నదాతలు భూసార పరీక్షలు చేయించుకొని అవసరం మేరకు పర్టిలైజర్‌ను ఉపయోగించుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖలో ఇప్పటిఏ యంత్రీకరణ సేద్యంలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని పర్యావరణానికి పెను పెప్పు తెచ్చే రసాయనిక ఎరువుల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని ఆమె తెలిపారు.

# శ్రీశైలం ముంపు నిర్వాసితుల సభ గోడ పత్రిక విడుదల



గోడ పత్రికను విడుదల చేస్తున్న నిర్వాసితులు

చిన్నంబావి,జనవరి1,మనంన్యూస్:మండల కేంద్రంలోని శ్రీశైలం ప్రాజెక్టు ఏర్పాటు చేసినప్పుడు కృష్ణానదిలో నీటి ముంపుకు గురై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు న్యాయమైన డిమాండు పరిష్కరణకు జెఏసి ఛైర్మన్ కోదండరామ్, జస్టీస్ చంద్రకుమార్, తెలంగాణ నవనిర్మాణ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు మురళీధర్‌గుప్తా ఆధ్వర్యంలో ఈనెల 4న కొల్లాపురంలోని మహబూబ్ ఫంక్షన్‌హాల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేసిరెడ్డి దామోదర్‌రెడ్డి, కాలూరు నారాయణరెడ్డి తెలిపారు. సభకు సంబంధించిన గోడపత్రిక పలువురు నిర్వాసితులు కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు చిన్నఖాజ, మండల నిర్వాసిత సభ్యులు ఆశన్నయాదవ్, మునిస్వామి, సురేష్, స్వామి, వెంకటస్వామి, బీసన్న, నరహరి, సుధాకర్, రాజేశ్వర్‌సింగ్, లక్ష్మినారాయణ, టీడీపీ అధ్యక్షులు సుదాకర్‌నాయుడు, రమేష్‌సింగ్ పాల్గొన్నారు. సుధాకర్‌నాయుడు మాట్లాడుతూ నిర్వాసితుల న్యాయమైన డిమాండ్‌కు ఆనాడు, ఈనాడు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# రైతులకు 24గంటల కరెంట్‌తో సీఎంకు, ఎమ్మెల్యేకు అభినందనలు

అడ్డాకల్ జనవరి 1,మనం న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24గంటల కరెంట్ నూతన సంవత్సరంలో ఇచ్చిన సందర్భంగా నాణ్యమైన కరెంట్ సరఫరా చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మండల టీఆర్ఎస్ నాయకులు, రైతులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 24గంటల కరెంట్ నేటితో 2018 కొత్త సంవత్సరం రైతులకు కానుక ఇచ్చారని కొనియాడారు. గత ప్రభుత్వాలు రైతులకు కరెంట్ సరఫరా చేయలేకపోవడంతో రైతు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ అందించడం రాష్ట్రం దేశంలోనే మొట్టమొదటిదని వారు పేర్కొన్నారు. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ అని ఆయనకు అన్ని తెలుసని రైతుల కష్టాలను తీర్చేందుకు ముందడుగు వేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. అలాగే ముమ్మందు రైతులకు అండగా ఉండాలని అన్ని విధాలుగా రైతులను ఆదు కోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, చల్మారెడ్డి, రమేష్‌యాదవ్, రాములు, శ్రీనివాసాచారి, కృష్ణారెడ్డి,శ్రీశైలం,శివ, రైతులు తదితరులుపాల్గొన్నారు.



బోర్‌మోటార్ దగ్గర టీఆర్ఎస్ నాయకులు

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## గ్రామాల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు

మదనాపురం,జనవరి1,మనంన్యూస్:రైతును రాజును చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష ్యమని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు హనుమాన్‌రావు అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల నిరంతర ఉచిత విద్యుత్ ఇస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్‌రెడ్డి సూచన మేరకు మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే రైతులకు వ్యవసాయం కోసం 24గంటల నాణ్యమైన విద్యుత్ అందజేస్తున్నారని అన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం బానాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు రవీందర్‌రెడ్డి, సర్పంచు ఆవుల భాగ్యమ్మ, ఎంపీటీసీ వెంకట్‌నారాయణ, లక్ష్మికాంతరెడ్డి, సత్యంయాదవ్, శంకర్‌యాదవ్, చాంద్‌పాష, సాయులు, పాపయ్య, శ్రీనివాసులు, మనోహార్, తిరుపతయ్య, రాములుగౌడ్, మాసన్న, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

## మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

అలంపూర్, జనవరి 1, మనం. న్యూస్ : పట్టణంలోని శ్రీ జోగుళాంబాదేవి, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. అమ్మవారి, స్వామి వారి ఆలయాల్లో అర్చన, అభిషేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా నూతన సంవత్సరంను పురస్కరించుకొని మొదటి రోజు ప్రాతఃకాలంలో అలంపూర్ చేరుకొని ఆలయాలు దర్శించుకున్నారు. ఆయన వెంట ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ నీలప్ప, కో-ఆపరేటివ్ డైరెక్టర్ ఇంతియాజ్, కాంగ్రెస్ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, ఉట్కూర్ శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, గోపాల్ తదితరులు ఉన్నారు.

## భైరాపురంలో నేడు పల్లె వికాసం

ఉండవెల్లి జనవరి 01, మనం. న్యూస్ : ఉండవెల్లి మండల పరిధిలోని భైరాపురం గ్రామంలో పల్లె వికాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మల్లికార్జున్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులు, స్థానిక సర్పంచు, ఎంపిటిసి, నాయకులు పల్లె వికాసంలోపాల్గొని గ్రామంలో నెల కొన్న సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. అధికారులు తప్పని సరిగా పల్లె వికాసంలో పాల్గొనాలని కోరారు.


## నూతన సంవత్సర శుభాకాంక్షలు

బల్మూర్, జనవరి 01,మనంన్యూస్ : బల్మూర్ మం డల పరిధిలో నూతన సంవత్సరం సందర్భంగా ఎంపిపి కరుణాకర్‌రావు, ఎండిఓ రాజేంద్రసింగ్, ఎంఆర్ఓ అంజిరెడ్డిలకుమండల ప్రజలకు, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు, అధికారులకు ప్రజాప్రతినిదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలు నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో ఉండాలని, మండలం అభివృద్దిలో ప్రతి ఒక్కరు విధిగా పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు.

## నామినేషన్లకు నేడు ఆఖరు తేది

మక్తల్ రూరల్ జనవరి 1 మనం న్యూస్: మక్తల్ మండలంలోని లింగంపల్లి యంపిటిసి మరణించడంతో ఖాళీగా ఉన్న స్థానానికి ఈ నెల 11న ఉప ఎన్నిక జరగనుండడంతో నేడు నామినేషన్లకు ఆఖరి తేది అని ఈ రోజు సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని రిటర్నింగ్ అధికారి శంకరాచారి తెలిపారు. 3 స్రూట్నీ పరిశీలన, 4న అభ్యంతరాలుంటే ఫిర్యాదులు చేయాలని, 6న మద్యాహ్నం 3గంటల వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని, అదే రోజు సాయంత్రం పోటీలో ఉన్నఅబ్యర్థుల గుర్తులను ప్రకటించడం జరుగుతుందన్నారు. జనవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు.

## అనాధ ఆశ్రమంలో పండ్ల పంపిణీ



అడ్డాకల్ జనవరి 1, మనం న్యూస్: మండల పరిదిలోని శ్రీసాయి మణికంఠ అనాధాశ్రమంలో సోమవారం అనాథ మహిళలకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం కొత్త సంవత్సరం కావడంతో కేక్ కట్ చేయించి వృద్దులకు తినిపించారు. వృద్దులను అన్ని విధాలుగా దగ్గర ఉండి సేవా కార్యక్ర మంలో సహకారం చేయాలని కోరారు. తల్లిదండ్రులను అన్ని విధాలుగా ఆదుకొని దగ్గర ఉండి చూసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అమర్‌నాథ్, కానిస్టేబుల్ సత్యపాల్, ఆంజనేయులు, వయోవృద్దులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో పూజలు చేసిన టీఏసీఎస్

అడ్డాకల్ జనవరి 1,మనం న్యూస్ : మండల పరిదిలోని కందూరు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామిని సోమవారం అడ్డాకల్ సింగిల్‌విండో అద్యక్షులు మద్దూర్ జితేందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించి నూతన సంవత్సరం మొదటి సోమవారంలో రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం అధిక ప్రజలతో కిటకిటలాడింది.

- దేవాలయాల్లో భక్తుల సందడి
- కిక్కిరిసిన మయూరి పార్కు
- కేక్‌లు కట్ చేసి సంబురాలు చేసుకున్న ప్రజలు

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కేక్ కట్ చేస్తున్న కుటుంబ సభ్యులు



దేవాలయంలో కిటకిటలాడుతున్న భక్తులు



మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 1, మనం న్యూస్ః 2017 సంవత్సర జ్ఞాపకాలను మరిచి 2018కొత్త సంవత్స రంలోకి అడుగులు పెట్టారు. ఆదివారం నాడు రాత్రి 12గంటల వరకు మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలో ప్రజలు రాత్రంతా సంబరాలు జరుపుకున్నారు. సరిగ్గా రాత్రి 12 గంటలకు ఒకరికి ఒకరు హ్యాపీ న్యూఇయర్ చెప్పుకొని నూతన సంవత్సరంలోకి అడుగులు పెట్టారు. పట్టణ కేంద్రంలో ప్రజలు రాత్రి తాగి వాహనాలు నడపడ కుండాడ్రంక్‌అండ్ డ్రైవ్‌లో భాగంగా బందోబస్తును ఏర్పాటు చేశారు. దీంతో రోడ్లు ప్రశాంతంతా ఉన్నాయి. పట్టణ కేంద్రంలోని ప్రజలంతా గత అనుభవాలను , జ్ఞాపకులను తుడిచి వేసుకొని నూతన సంవత్సరంలో కొత్తకొత్త ప్రణాళిలకు ఏర్పడుచుకొని గతంలో చేసిన తప్పులను చేయకుండా విజయపదంలో ఏ విధంగా వెళ్లాలా అని ప్రణాళికలు చేసుకుంటున్నారు. దీంతో పట్టణం లోని ప్రజలంతా నూతన సంవత్సరం నాడు కుటుంబ సమే తంగా మయూరి పార్కు , దేవాలయాలు వంటి అనేక పర్యాటక ప్రాంతాలకు వెళ్లి రోజంతా అక్కడే సంతో షంగా జరుపుకున్నారు. ఈ సంవత్స రం మొత్తం సంతోషంగా ఉండా లని ఉండాలని దేవాలయాలకు వెళ్లిన భక్తులు దేవున్ని వేడుకున్నారు. వ్యాపారస్తులు కొత్త సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేసుకొని ఈ సంవత్సరం వ్యాపారం లాభాల బాటలో జరగాలని వేడుకున్నారు.

నియోజకవర్గంలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ పార్టీలతో వివిధ ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు న్యూఇయర్ వేడుకలను ఘనం గా నిర్వహించారు. ప్రత్యేకంగా ఆయా కార్యాల యాల్లో కేక్‌లను కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించు కొని ఆప్యా యంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. ఆయా పార్టీల ను కొత్త సంవత్స రంలో బలోపేతం చేయాలని చర్చించుకున్నారు.

**- మయూరి పార్కులో జనంతో సందడి**

సోమవారం నాడు నూతన సంవత్సర వేడుకలు కావడంతో మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని మయూరి పార్కును చూసేందుకు పట్టణ ప్రజలు అత్యం దికంగా వచ్చారు. దీంతో పార్కు రోడ్లు ఇరుగ్గా ఉన్నాయి. పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన కుటుం బాలు పార్కును సంద ర్శించిగా అక్కడే బోజనాలు తెచ్చుకొని రోజంతా సంతోషంగా జరుపుకున్నారు. పార్కుకు అత్యదికంగా జనం రావడం వల్ల టికెట్లు తీసుకోవడానికి చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీంతో పర్యాటక సిబ్బంది, సందర్శకులకు సరైన వసతులు కల్పించ కపోవడం వల్ల ఇలాంటి ఇబ్బం దులను ఎదుర్కో వాల్సి వస్తుందని సందర్శకులు వాపోతున్నారు. పార్కుకు ఒకటే టోకెన్ కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, జనం రద్దీ పెరగడంతో టోకెన్ తీసుకోవడానికి చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చిందని వాపోతున్నారు. పర్యాటకులకు పోలీసు లతో బందోబస్తు ఏర్పాటు చేయకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని పలువురు వాపోయారు.

**నాగర్‌కర్నూల్ రూరల్‌లో:**

జనవరి 1, మనంన్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయంలో అమ్మవారిని, ఆలయాన్ని అంగరంభ వైభవంగా అలంకరించారు. ఈ కొత్త సంవత్సర ం సంధర్భంగా భక్తులు ఆయూరారోగ్య, సుఖశాంతులతో ఉండాలని ఆలయంలోని అర్చకులతో భక్తులు తండోప దండాలుగా వచ్చి ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. ఆలయానికి భక్తులు రద్దీ ఎక్కువగా ఉండటంతో ముందుస్తు చర్యగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.దేవస్థానానికి భక్తులు ఎక్కువగా సందర్శించుకోవడంతో అక్కడ చిరువ్యాపారుల దుకాణాలతో చిన్నపాటి జాతర తలపించి దేవాలయమంతా కిటకిటలాడింది.

# పత్తి సాగులో గులాబీ రంగు పురుగు

- నివారణ చర్యలపై రైతులకు అవగాహన
- వ్యవసాయ ఉప సంచాలకులు మహ్మద్ ఖాద్రీ



గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేస్తున్న వ్యవసాయ అధికారులు

అలంపూర్, జనవరి 01, మనం. న్యూస్ : పత్తి సాగులో గులాబీ రంగు పురుగు పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుందని, వీటి నివారణ కోసం రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ ఉప సంచాలకులు మహ్మద్ ఖాద్రీ తెలిపారు. గులాబీ రంగు పురుగు పత్తి పంటను నాశనం చేస్తుందన్నారు. రెండు సంవత్సరాలుగా ఈ పురుగు అన్ని రకాల బీటీ పత్తులపై కన్పిస్తుందన్నారు.

**పురుగు జీవిత చరిత్ర :**

కాయ తొలుచు తల్లిపురుగు, ముదురు గోధుమ రంగులో ఉంటుందన్నారు. ముందు రెక్కల పైభాగంలో నల్లని మచ్చలు ఉంటాయి. ఇవి సుమారు 400 గుడ్లను విడిగా, గుంపులు గుంపులుగా మొక్కల ఆకులు, మొగ్గలు, కాయతొడిమెలపై పెడతాయి. ఈ గుడ్ల నుండి 3 - 7 రోజుల్లో లద్దె పురుగులు వెలువడి 4అంతర దశలను 9-14 రోజుల్లో పూర్తి చేసుకుంటాయి. మొదట తెల్లగా ఉండి పెరిగే కొద్దీ లేత గులాబీ రంగులో పూర్తిగా ఎదిగిన లద్దె పురుగు ముదురు గులాబీ రంగుకు మారుతాయి. లద్దె పురుగులు కాయలపైభాగంలో రంధ్రం చేసి లోపలికి వెళ్లి పూర్తిగా నాశనం చేస్తాయి. బయటకు వచ్చి రాలిన ఆకుల్లో కాయలపై కోశస్థదశకు చేరుకుంటాయి. వీటి నుండి రెక్కల పురుగులు బయటికి వస్తాయి. ఆడ రెక్కల పురుగులు 50 రోజుల పైబడి మగ రెక్కల పురుగులు 20 రోజుల వరకు జీవిస్తాయి.

**పురుగుల ఉధృతికి ప్రధాన కారణాలు..**

ఈ పురుగులు బిటి ట్యాక్సిన్‌ను తట్టుకునే శక్తిని పెంచుకుంటాయి. ఎక్కువ కాల పరిమితి రకాల పంటలను సాగు చేయడం, నాన్-బిటి రకాలను బిటి పత్తిపొలం చుట్టూ విత్తుకోకపోవడం, పంట తర్వాత పత్త మోడులను తీసివేయకుండా అలాగే ఉంచడం, ఈ పురుగు ఆశించే మొగ్గ, పూలు, కాయలు బిటి విషం ఉత్పత్తి గాకపోవడం, ఎఫ్-1 రకం హైబ్రీడ్ పత్తి కాయల్లోని కొన్ని గింజలు జన్యుపరమైన సెగ్రి గేషన్ వల్ల బిటి కానివిగా ఉండడం. సాధారణంగా పంట కాలం కంటే ముందుగా విత్తడం వల్ల పంట కాలాన్ని పొడగించడం వల్ల సంవత్సరం పొడవున ఈ పురుగు అభివృద్ధి చెందుతూ ఉంటుంది.

**పంటను నష్టపరిచే విధానం...**

లద్దె పురుగు మొగ్గల లేత కాయలకు కంటికి కన్పించని రంధ్రాలు చేసి లోనికి ప్రవేశిస్తాయి. కాయలు పెరిగే కొద్దీ ఈ రంధ్రాలు మూసుకుపోతాయి. పురుగు ఆశించిన కాయలను బయటి నుండి గుర్తించలేము. లేత మొగ్గలను ఆశించినప్పుడు వాటి ఆకర్షణ పత్రాలు విచ్చుకోకుండా ముడుచుకొని గుడ్డిపూలుగా మారుతాయి. ఇవి తొలి దశలోనే రాలిపోతాయి. లద్దె పురుగు లేత కాయలను ఆశించినప్పుడు అవి మొక్కపైనే ఎండిపోతాయి. సగం ఎదిగిన కాయలను ఆశిస్తే... అవి తొందరగా పగిలిపోతాయి. పంట ఎంత నష్టం జరిగిందో కాయ పగిలిన తర్వాతనే తెలుస్తుంది. ఈ పురుగు ఒక గింజ నుండి మరొక గింజకు చేరినప్పుడు మధ్యలో ఉన్న దూదిని కొరికి నష్టపరుస్తాయి. కాయలోని ఒక గది నుండి మరొక గదికి ప్రవేశించేటప్పుడు వాటి గోడల మధ్యలో పొరలకు రంధ్రాలు చేస్తాయి.

**నివారణ చర్యలు :**

పంట విత్తిన 45 రోజుల నుండి ఈ పురుగు ఉనికిని గుర్తించవచ్చు. దీని కోసం ఎకరానికి 8-10 లింగాకర్షక బుట్టలు అమర్చి రోజూ గమనించాలి. దీని వల్ల మగ రెక్కల పురుగులు వీటిలో పడినప్పుడు వాటిని తీసి నాశనం చేయాలి. ఇలా చేయడం వల్ల వాటి సంతతిని అరికట్టవచ్చు. పూత, మొగ్గ దశలో ఉన్నప్పుడు వేప నూనె 5మి.లీటర్లను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. ఆ తర్వాత థమోడికార్డ్ అనే మందును 1.5గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. పంట చివరి దశలో లేదా మధ్య దశలో సైపర్ మెత్రిన్ లేదా లామ్డాసై హలోత్రిక్ 1మి.లీటరును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.



గులాబీ రంగు పురుగు ఆశించడంతో దెబ్బతిన్న పత్తి



పత్తిని ఆశించిన గులాబీ రంగు పురుగు

# ప్రగతి భవన్‌లో కొత్త సంబురం

నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లోని ప్రగతి భవన్‌లో సోమవారం ముఖ్య మంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు





సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపసభాపతి పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం మహ్మద్ అలీ



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి



.... మంత్రి తలసాని శ్రీనివాస్



.... మంత్రి జూపల్లి కృష్ణారావు



.... మహేందర్‌రెడ్డి

10
మనం మార్గం
మంగళవారం
2 | జనవరి
2018
www.manamnews.com

# తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?

1. తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక అని ఎంఎన్ రాయ్‌ని ప్రశంసించిందెవరు?
   1) స్టాలిన్ 2) లెనిన్
   3) మావోట్సేటుంగ్ 4) చౌఎన్‌లై
2. రాజకీయాల్లో జోక్యం కల్పించుకున్న తొలి సిక్కు మత గురువు ఎవరు?
   1) గురు తేజ్‌బహదూర్
   2) గురు అంగద్ 3) గురు అర్జున్‌సింగ్
   4) గురు గోవింద్‌సింగ్
3. కిందివాటిలో సరైన జత ఏది?
   1) సర్ విలియం స్లీమన్ - థగ్గులను అణిచివేశాడు
   2) కాంప్‌బెల్ - పాలెగాళ్లను అణిచివేశాడు
   3) సర్ థామస్ హిస్లాస్ - పిండారులను అణిచి వేశాడు
   4) పైవన్నీ సరైనవే
4. కలకత్తాలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను వైస్రాయ్ రిప్పన్ కాలంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
   1) 1881 2) 1882
   3) 1883 4) 1884
5. ఆర్కాట్‌ను రాబర్ట్ క్లైవ్ ఏ సంవత్సరంలో ఆక్రమించాడు?
   1) 1752 2) 1754
   3) 1756 4) 1757
6. గ్రంథాలయ గాంధీ అని ఎవరిని పిలిచేవారు?
   1) బసవరాజు అప్పారావు
   2) వెలగా వెంకటప్పయ్య
   3) రావిచెట్టు రంగారావు
   4) చెన్నాప్రగడ భానుమూర్తి
7. 1901లో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడానికి వ్యవసాయ బ్యాంక్ స్థాపించాలని సూచించిన కమిటీ ఏది?
   1) సర్ జేమ్స్ లయల్ కమిటీ
   2) సర్ రిచర్డ్ స్ట్రాచీ కమిటీ
   3) సర్ ఆంథోనీ మాక్‌డోనాల్డ్ కమిటీ
   4) సర్ జాన్ ఉడ్ కమిటీ
8. రేడియో అన్నయ్య అని ఎవరిని పిలిచేవారు?
   1) మాదాల వీరభద్రరావు
   2) చిలుకూరి వీరభద్రరావు
   3) న్యాయపతి రాఘవరావు
   4) వెన్నెలకంటి రాఘవయ్య
9. భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను కలకత్తాలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
   1) 1908 2) 1910
   3) 1912 4) 1914
10. స్వదేశీ సంస్థానాల రాజులకు వ్యక్తులను దత్తత తీసుకునే హక్కును బ్రిటిషర్లు ఏ సంవత్సరంలో కల్పించారు?
    1) 1858 2) 1859
    3) 1860 4) 1861
11. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం తొలి సమావేశం (1943) తాపీ ధర్మారావు అధ్యక్షతన ఎక్కడ నిర్వహించారు?
    1) తెనాలి 2) నూజివీడు
    3) ప్రొద్దుటూరు 4) నంద్యాల
12. 1929లో నవజీవన్ ట్రస్ట్‌ను గాంధీజీ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేశారు?
    1) అహ్మదాబాద్ 2) చంపారన్
    3) ఎరవాడ 4) పోర్‌బందర్
13. రజనీగంధ కవితా సంకలనం రాసినవారెవరు?
    1) కాత్యాయనీ విద్మహే 2) వోల్గా
    3) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
    4) పాపినేని శివశంకర్
14. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా భిల్లులు ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు?
    1) సామ్ బిసాయ్ 2) సేవారాం
    3) చిత్తుర్‌సింగ్ 4) కన్హు
15. 1935లో భారత చరిత్ర కాంగ్రెస్ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
    1) పుణె 2) నాగ్‌పూర్
    3) కటక్ 4) వారణాసి
16. 1921 ఫిబ్రవరి 8న సంస్థానాధీశుల మండలిని ఢిల్లీలో ప్రారంభించిందెవరు?
    1) ఐదో జార్జి 2) ఆరో జార్జి
    3) డ్యూక్ ఆఫ్ కానాట్
    4) ప్రిన్స్ ఆఫ్ వేల్స్
17. ఖైదీల సౌకర్యాల కోసం 64 రోజులు దీక్ష చేసిన జతిన్‌దాస్ ఏ తేదీన మరణించారు?
    1) 1928 మార్చి 23
    2) 1928 ఏప్రిల్ 16
    3) 1929 సెప్టెంబర్ 13
    4) 1929 డిసెంబర్ 13
18. సర్వోదయ ఉద్యమం నాయకుడెవరు?
    1) మినూమసానీ
    2) జయప్రకాశ్ నారాయణ్
    3) అచ్యుత్ పట్వర్ధన్
    4) ఎంఎన్ రాయ్
19. 1932లో ఆంధ్రలో బీఏ ఉత్తీర్ణులైన తొలి మహిళ ఎవరు?
    1) పొణకా కనకమ్మ
    2) ఆచంట రుక్మిణి లక్ష్మీపతి
    3) డొక్క సీతమ్మ
    4) న్యాయపతి కామేశ్వరి
20. కిందివాటిలో సరైన జత ఏది?
    1) రాజేంద్ర సింహాజీ - ఆపరేషన్ పోలో
    2) బట్లర్ కమిటీ - 1927
    3) సూర్యసేన్ - మాస్టర్ దా
    4) పైవన్నీ సరైనవే
21. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణం ఏ సంవత్సరంలో పూర్తయింది?
    1) 1601 2) 1602
    3) 1604 4) 1606
22. నిజాం రాజ్యం (హైదరాబాద్)లోకి ఆయుధాలను చేరేసిన సిడ్నీ కాటన్ ఏ దేశస్తుడు?
    1) జర్మనీ 2) ఆస్ట్రేలియా
    3) ఇటలీ 4) పోర్చుగల్
23. రంగేలీరాజా అని ఏ మొగల్ రాజును పిలిచేవారు?
    1) రెండో అక్బర్ 2) షా ఆలం
    3) మహ్మద్ షా
    4) రెండో బహదూర్‌షా
24. కార్మిక సంఘాలతో వామపక్షాన్ని రూపొందించడానికి భారత్ వచ్చిన బ్రిటిషర్ ఎవరు?
    1) జార్జి రస్సెల్ 2) జార్జి ఎలిజన్
    3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
    4) ఎ.వి. అలెగ్జాండర్
25. ప్లాసీ యుద్ధం (1757) సమయంలో బెంగాల్ గవర్నర్ ఎవరు?



## కాంపిటీటివ్ ఎగ్జామ్స్
## హిస్టరీ

    1) రాబర్ట్ క్లైవ్ 2) కార్టియర్
    3) డ్రేక్ 4) వారన్ హేస్టింగ్స్
26. గాంధీజీ.. సబర్మతి ఆశ్రమం నుంచి ఎన్ని రోజులు యాత్ర నిర్వహించి, దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు?
    1) 21 2) 23 3) 24 4) 26
27. ఏఐసీసీకి ఎన్నికైన తొలి తెలుగు మహిళ ఎవరు?
    1) ప్రాణకా కనకమ్మ
    2) భారతీదేవి రంగా
    3) దువ్వూరి సుబ్బమ్మ
    4) దుర్గాబాయి దేశ్‌ముఖ్
28. కిందివాటిలో సరైన జత ఏది?
    1) లాండ్ హోల్డర్స్ సొసైటీ - కలకత్తా
    2) రామకృష్ణ మిషన్ - బేలూరు
    3) గేట్‌వే ఆఫ్ ఇండియా - బొంబాయి
    4) పైవన్నీ సరైనవే
29. లీడర్ పత్రిక స్థాపకుడెవరు?
    1) డబ్ల్యూసీ బెనర్జీ
    2) మదన్‌మోహన్ మాలవ్య
    3) విఠల్‌బాయ్ పటేల్
    4) మహ్మద్ ఇక్బాల్
30. నిషాన్- ఎ-పాకిస్తాన్ బిరుదు పొందిన ఏకైక భారతీయుడెవరు?
    1) మహాత్మాగాంధీ 2) జె.బి.కృపలానీ
    3) చరణ్‌సింగ్ 4) మొరార్జీ దేశాయ్
31. రెగ్యులేటింగ్ చట్టం - 1773 ప్రకారం భారత్‌లో ఈస్టిండియా కంపెనీ వ్యాపారం ఎన్ని ఏళ్లకు పరిమితం చేశారు?
    1) 15 2) 20 3) 25 4) 30
32. కిందివాటిలో చివరగా జరిగిన చారిత్రక సంఘటన ఏది?
    1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటు
    2) గోవా విముక్తికి ఆపరేషన్ విజయ్ నిర్వహణ
    3) అల్లూరి సీతారామరాజు మరణం
    4) క్రిప్స్ రాయబారం
33. సర్వేంట్స్ ఆఫ్ ద పీపుల్ సొసైటీ స్థాపకుడెవరు?
    1) లాలాలజపతిరాయ్
    2) సురేంద్రనాథ్ బెనర్జీ
    3) జార్జియూల్ 4) గోపాలకృష్ణ గోఖలే
34. రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి గ్రంథాన్ని బెంగాలీ భాషలో ఏ సంవత్సరంలో ముద్రించారు?
    1) 1910 2) 1911
    3) 1912 4) 1913
35. మహాత్మాగాంధీ తన ఐదో కుమారుడిగా ఎవరిని ప్రకటించారు?
    1) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్
    2) జి.డి.బిర్లా 3) పొట్టి శ్రీరాములు
    4) జమ్నాలాల్ బజాజ్
36. హిందూ, ముస్లిం వాస్తు శైలిలో నిర్మించిన నిర్మాణం ఏది?
    1) విఠలాలయం 2) పద్మమహల్
    3) ముత్యాలశాల 4) బులంద దర్వాజా
37. 1914లో కలకత్తాలో నిర్వహించిన తొలి భారతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడెవరు?
    1) శాంతిస్వరూప్ భట్నాగర్
    2) జమ్నాలాల్ బజాజ్
    3) ప్రఫుల్ల చంద్రరాయ్
    4) అశుతోశ్ ముఖర్జీ
38. షాజహాన్ పాలనా కాలంలో భారత్‌ను సందర్శించిన ఇటలీ యాత్రికుడెవరు?
    1) నికోలాయ్ మనుక్సి
    2) ట్రావెర్నియర్ 3) బెర్నియర్
    4) నికోలాకోంటి
39. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని అక్టోబర్ 11ను ఏ పేరుతో నిర్వహిస్తారు?
    1) కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం
    2) జాతీయ సమైక్యత దినోత్సవం
    3) ప్రజాస్వామ పరిరక్షణ దినం
    4) కిసాన్ దినోత్సవం
40. బిపిన్ చంద్రపాల్ రాజకీయ గురువు ఎవరు?
    1) బాలగంగాధర్ తిలక్
    2) మహాదేవ గోవింద రనడె
    3) డబ్ల్యూసీ బెనర్జీ
    4) సురేంద్రనాథ్ బెనర్జీ
41. భరత ఖండంబు చక్కని పాడియావు.. అనే దేశభక్తి గేయాన్ని రాసిందెవరు?
    1) కాశీనాథుని నాగేశ్వరరావు
    2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
    3) రాయప్రోలు సుబ్బారావు
    4) గురజాడ అప్పారావు
42. భారతదేశంలో మొదటి మహిళా న్యాయవాది ఎవరు?
    1) లీలా శాంసన్ 2) టి.మీనాకుమారి
    3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
    4) కార్నేలియా సోరాబ్జీ
43. నేతాజీ బోస్.. విమాన దుర్ఘటనలో తైపీ ప్రాంతంలో ఏ తేదీన అదృశ్యమయ్యారు?
    1) 1946 ఆగస్టు 18
    2) 1945 అక్టోబర్ 18
    3) 1945 ఆగస్టు 18
    4) 1946 నవంబర్ 16
44. తొలి తెలుగు పత్రిక సత్యదూత ఎక్కడ ప్రచురించారు?
    1) మద్రాస్ 2) బెంగళూరు
    3) బళ్లారి 4) కోయంబత్తూరు
45. హైదరాబాద్ రాజ్యంలో కామ్రేడ్స్ అసోసియేషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1939 2) 1941
    3) 1943 4) 1944
46. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని డిసెంబర్ 3న ఏ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు?
    1) యోగా దినోత్సవం
    2) అమరవీరుల సంస్మరణ దినోత్సవం
    3) కార్మిక దినోత్సవం
    4) వ్యవసాయ విద్యా దినోత్సవం
49. సైనికత్వం, సామ్రాజ్యవాదం.. పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు అని అన్నదెవరు?
    1) బిపిన్ చంద్రపాల్
    2) బాలగంగాధర్ తిలక్
    3) లాలాలజపతిరాయ్
    4) అరవింద ఘోష్
50. హైదరాబాద్ కంటింజంట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినవారెవరు?
    1) విలియం పామర్ 2) హెన్నీ రస్సెల్
    3) హెచ్‌సీ బ్రిగ్స్ 4) కల్నల్ డేవిడ్‌సన్
51. త్యాగశీలి దొడ్డి కొమరయ్య ఏ తేదీన మరణించారు?
    1) 1946 జూలై 4
    2) 1946 ఆగస్టు 14
    3) 1946 సెప్టెంబర్ 16
    4) 1946 అక్టోబర్ 4
50. బ్రిటిషర్ల కాలంలో మద్రాస్‌లో కరణంను ఏమని పిలిచేవారు?
    1) బనియా 2) తలవరి
    3) దుబాసీ 4) కనకపిళ్లై
51. తెలంగాణ సాయుధ పోరాటం - దాని పాటలు రాసిందెవరు?
    1) రావి నారాయణరెడ్డి
    2) చండ్ర రాజేశ్వరరావు
    3) పుచ్చలపల్లి సుందరయ్య
    4) తరిమెల నాగిరెడ్డి
52. జనగణమన జాతీయగీతాన్ని ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు?
    1) 1911 కలకత్తా 2) 1916 లక్నో
    3) 1917- కలకత్తా 4) 1920 నాగ్‌పూర్
53. తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?
    1) వరంగల్ జైలు
    2) మామనూర్ జైలు
    3) నిజామాబాద్ జైలు
    4) చంచల్‌గూడ జైలు
54. హైదరాబాద్‌లో విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమాన్ని ఎవరు స్థాపించారు?
    1) మీర్ మహబూబ్ అలీఖాన్
    2) సికిందర్ జా
    3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
    4) అఫ్జల్ ఉద్దౌలా
55. ప్రాచీన కట్టడాల సంరక్షణ చట్టాన్ని కర్జన్ కాలంలో ఏ సంవత్సరంలో చేశారు?
    1) 1901 2) 1902
    3) 1903 4) 1904

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2; | 2) 3; | 3) 4; | 4)2; | 5)1; |
| 6) 2; | 7) 3; | 8) 3; | 9) 4; | 10) 3; |
| 11) 1; | 12)1; | 13) 4; | 14) 2; | 15) 1; |
| 16) 3; | 17) 3; | 18) 2; | 19) 4; | 20)4; |
| 21) 3; | 22) 2; | 23) 3; | 24) 2; | 25) 3; |
| 26) 4; | 27) 1; | 28) 4; | 29)2 ; | 30) 4; |
| 31) 2; | 32) 2; | 33) 1; | 34) 1; | 35) 4; |
| 36) 2; | 37) 4; | 38) 1; | 39) 3; | 40)4; |
| 41) 2; | 42) 4; | 43) 3; | 44) 1; | 45)1; |
| 46) 4; | 47) 3; | 48) 2; | 49)1; | 50) 4; |
| 51) 3; | 52) 1; | 53) 2; | 54)1; | 55)4. |

# The synonym of unstinted is



## MODEL QUESTIONS

***Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.***

**1.** The World Book Fair (1)/ to be held from January 6 to 14 (2)/ here is having (3)/ a dominant green theme. (4)/ No error (5)

**2.** Public Works Department officials (1)/ stepped up the discharge from the dam (2)/ to recharge groundwater table, (3)/ improve water supply and meet irrigation need. (4)/ No error (5)

**3.** A three-judge Bench of Supreme Court on Friday dismissed a petition (1)/ for "one nation, one education board" (2)/ to end disparity in knowledge dissemination (3)/ during the formative years of a child. (4)/ No error (5)

**4.** While the government is moving ahead(1)/ to implementing mandatory hallmarking of gold, (2)/ which is likely to impart transparency to the jewellery sector, (3)/ several in the trade are resisting its execution.(4)/ No error (5)

**5.** Drinking water pipes made of stainless steel for transporting water (1)/ are not only after filtration good for health (2)/ but also stop leakage of potable water, (3)/ a precious commodity today. (4)/ No error (5)

***Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.***

**A)** People who believe in good luck are more optimistic, more satisfied with their lives, and have better moods.

**B)** Some encourage the belief in luck as a false idea, but which may produce positive thinking, and alter one's responses for the better.

**C)** In personality psychology, people reliably differ from each other depending on four key aspects: beliefs in luck, rejection of luck, being lucky, and being unlucky.

**D)** If "good" and "bad" events occur at random to everyone, believers in good luck will experience a net gain in their fortunes, and vice versa for believers in bad luck. Thus, a belief in good luck may actually be an adaptive meme.

**E)** According to this theory, one who ascribes their travails to "bad luck" will be found upon close examination to be living risky lifestyles.

**F)** Others feel a belief in luck has more to do with a locus of control for events in one's life, and the subsequent escape from personal responsibility.

**6.** What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

**7.** What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) E

**8.** What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

**9.** What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

**10.** What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

***Directions (Q.No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.***

**11.** Their bantering talk seemed ____, but in fact it masked an underlying ____.
1) hostile, antipathy
2) amicable, antagonism
3) jovial, assumptions
4) exasperating, frustrations
5) friendly, geniality

**12.** Iodine deficiency is ____ in these remote mountain regions; however, it is no longer ____ in the lowlands where iodized salt is available.
1) recorded, unusual
2) rare, sporadic
3) eradicated, common
4) endemic, prevalent
5) diagnosed, controlled

**13.** A sudden combustion broke ___ at the repository and forced the labourers to ____ the premises.
1) down, empty 2) out, evacuate
3) up, send 4) into, remove
5) even, vacate

**14.** The mission of cleaning up the Ganga will remain____ without first cleaning the Yamuna - the biggest ____of pollutants into the Ganga.
1) intact, provider
2) integral, supplier
3) vital, dealer
4) incomplete, contributor
5) prominent, trader

**15.** The Dutch environment is ___ for start-ups and the country ___ companies from all over the world.
1) conducive, attracts
2) favourable, resists
3) hopeful, denounces
4) hostile, draws
5) intimidating, magnetizes



## కాంపిటీటివ్ ఎగ్జామ్స్
## జనరల్ ఇంగ్లిష్

***Directions (Q.No. 16-20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.***

The idea of holding the World Telugu Conference was first mooted during Sri P. V. Narasimha Rao's chief ministership. But the efforts could not succeed because of two movements. Afterwards Sri Jalagam Vengal Rao's ministry came into power. The government decided to hold the All India Telugu cultural conference to achieve the desired cultural unity. The All India Telugu cultural conference was held for a period of one week after the Ugadi Festival in 1974. Taking into account the enthusiasm that was manifest during the conference, it was decided to hold the First World Telugu Conference during the Ugadi Festival of 1975. Immediately the reception committee and various sub-committees were constituted and the work had been started in right earnest in the month of July 1974. Officials and non-officials, the ruling party and the opposition parties extended their **unstinted** cooperation in organizing the conference. The office of the reception committee started functioning under the guidance of the General Secretary in the Ravindra Bharathi auditorium in July 1974 itself. The Reception Committee was registered under Societies Registration Act. It was also decided to hold programmes like the following: processions, seminars, symposia, felicitations, cultural programmes, book publication, special postal stamp release, Telugus through the ages exhibition. Various sub-committees were asked to look after the planning and execution of these programmes. The expenditure was expected to be Rs. 30 lakhs. The state government released a special grant of Rs. 10 lakhs. It was decided to collect the rest of the money through advertisements, donations and cultural programmes by cine artistes. The government constituted the reception committees, the executive committee, 25 sub-committees and one coordination committee. To get the cooperation of Telugus in other states regional committees were also constituted. These regional committees were of great help in selecting the delegates to the conference, in organizing cultural programmes in those areas and in publishing souvenirs. The year 1975 was declared as the "Telugu Cultural Year" by the state government. Cultural festivals were conducted colourfully and enthusiastically at different places with the assistance of the Academies in the state to **arouse** enthusiasm among the people towards the ensuing First World Telugu Conference. The State Government had issued orders to sing the song "Ma Telugu Talliki Malle Poodanda" composed by Sri Sankarambadi Sundaracharlyulu, compulsorily, after "Vande Mataram" at all the public meetings from November 1. The publicity wing of the conference had published a number of articles for introducing the aims of the conference and the efforts being made for the success of the event. In this connection eight issues of "Telugu Vani", a renowned publication, were released once in ten days. Special supplements were brought out by many journals during the conference.

**16.** Which of the statements is true as per the passage?
**a)** The government decided to hold the All India Telugu cultural conference in order to reduce the differences.
**b)** The All India Telugu cultural conference was held for a period of one week preceding the Telugu New Year.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

**17.** Identify the wrong statement.
1) The First World Telugu Conference was held after the Ugadi Festival in 1974.
2) Regional committees were of great help in selecting the delegates to the conference.
3) There was great cooperation between the ruling party and the opposition parties in organizing the conference.
4) The government set up several committees to organize the event.
5) Sub-committees were assigned the task of planning and execution of programmes.

**18.** Which of the statements is true as per the passage?
**a)** The state government had issued orders to sing Vande Mataram at all the public meetings from November 1, composed by Sri Sankarambadi Sundaracharlyulu.
**b)** Singing of 'Ma Telugu Talliki Malle Poodanda' at all the public meetings from November 1 was made obligatory.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

**19.** The synonym of unstinted is:
1) Uncommitted
2) Apathetic 3) Casual
4) Generous 5) Lethargic

**20.** The antonym of arouse is:
1) Dampen 2) Awaken
3) Stimulate 4) Produce
5) Stir

***Directions: (Q.No.21-23) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.***

**21.** This act was a signal to his victim's friends that he was someone to be reckon with.
1) reckoned with 2) reckon at
3) reckon for 4) reckoned too
5) No correction required

**22.** The language of Darwin was intelligible to experts and non-expert like.
1) to expert and non-experts likewise
2) to experts and non-experts like
3) to experts and non-experts alike
4) for expert and non-experts likely
5) No correction required

**23.** German leaders denounced the attacks and pleaded for tolerance.
1) denouncing the attacks and pleaded for tolerance
2) denounced the attacks and pleading by tolerance
3) denounced the attacks and pleads for tolerance
4) denounces the attacks and pleaded to tolerance
5) No correction required

**KEY**

1) 3 2) 4 3) 1 4) 2 5) 2
6) 5 7) 5 8) 3 9) 1 10) 4
11) 2 12) 5 13) 2 14) 4 15) 1
16) 4 17) 1 18) 2 19) 4 20) 1
21) 1 22) 3 23) 5

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


చర్చిలో కేక్‌ను కట్ చేస్తున్న క్రైస్తవులు

తెలకపల్లి,జనవరి01, మనంన్యూస్ః మండల కేంద్రంలోని బెథెస్తా చర్చిలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం రాత్రి నుంచి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకొని అర్ధరాతి 12 గంటలకు నూతన సంవత్సరం సంధర్భంగా కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సంధర్భంగా పాస్టర్లు మార్టిన్ లూథర్స్, ప్రవీణ్‌లు మాట్లాడుతూ ప్రపంచమంతట, శాంతి, అహింస, ఆరోగ్య సౌభాగ్యమైన వాతావరణంతో సోదరభావం ప్రసాదించాల్సిందిగా ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు ఎంఎస్ వెంకటేష్, సిస్టర్లు, సువార్తమ్మ, కె.కల్పనకిరణ్,జయానంద్, ఏలియా, విద్యాసాగర్, ఎంవి రాహుల్, గ్రామంలోని క్రైస్తవులు పాల్గొన్నారు.

**కోడేరులో:**

మండల కేంద్రంలోని నూతన సంవత్సరం సంధర్భంగా రాత్రి 12గంటలకు గ్రామ యువకులు అంద రు కలిసి బస్టాండ్ ఆవర ణంలో ఎస్సైషేక్‌షఫీ చేతుల మీదుగా కేక్‌ను కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లోక్‌ల్ బ్యాట్మెంటన్ టోర్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కుర్మయ్య, రాంగోపాల్‌వర్మ, కష్ణయ్య, మనోజ్, రామకష్ణమూర్తి, రవిగౌడ్, సాయికుమార్, ప్రధీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతనరం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నూతన సంవత్సరం సంధర్భంగా దేవాలయలకు భక్తులు సందడి బాగా పెరిగింది. కార్యక్రమంలో అర్చకులు శివరాజ్, రాఘవేంద్రశర్మ, రామకష్ణమూర్తి, గ్రామస్తులు , భక్తులు పాల్గొన్నారు.


బస్టాండ్ ఆవరణలో కేక్‌ను కట్‌చేస్తున్న ఎస్సై షేక్‌షఫీ

## విద్యార్థులు ఉన్నత స్థానాలను అధికమించాలి

### డీఆర్వో మధుసూదన్‌నాయక్


బాలికల వసతి గృహంలో కేక్‌ను కట్‌చేస్తున్న డిఆర్వో మధుసూదన్ నాయక్

నాగర్‌కర్నూల్ మనంప్రతనిధి, జనవరి 1, మనంన్యూస్ః విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను చేరుకోవాలని డిఆర్వో మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో నూతన సంవత్సరం సంధర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు ఇప్పటినుంచే ప్రణాళిక బద్దంగా చదవాలని సూచించారు. లక్ష్యసాధనతో చదివినట్లయితే విజయావకాశాలను అందుకోవచ్చన్నారు. ప్రభుత్వం వసతి గృహాల పేరా కోట్లాది రూపాయలు హెచ్చించింది. విద్యాభివృద్ధికోసం కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రతి విద్యార్థి చదవుల పట్ల శ్రద్ధ కనబర్చాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మాంటిస్సోరీలో ఘనంగా 'వింటర్ ఫెస్ట్' వేడుకలు

- **అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

అలంపూర్, జనవరి 01, మనం. న్యూస్ : పట్టణంలోని మాంటిస్సోరీ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 'వింటర్ ఫెస్ట్'ను ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 29 నుండి జనవరి 1 వరకు వింటర్ ఫెస్ట్ వేడుకలను పాఠశాలలో కొనసాగాయి. వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హృదయరాజు, సర్పంచు పి. జయరాముడు, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో పిల్లలు రకరకాల వెస్ట్రన్ డ్యాన్స్‌లతో ఇంగ్లీష్ నాటికలతో అలరించారు. మైండ్ యువర్ లాంగ్వేజ్, ఫయర్ లెస్‌జాన్, ఏకలవ్య, బ్యాలెన్డ్ లైఫ్ అనే నాటికలు, మైమ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల డైరెక్టర్ కె.ఎన్.వి. రవిప్రకాష్ ఇంగ్లీష్ నైట్ ముఖ్య ఉద్దేశాన్ని తెలిజేస్తూ.. ఆంగ్ల భాషాపరిజ్నాం ప్రస్తుత సమాజంలో ఎంతో అవసరమని, విద్యార్థులు చక్కటి భాషా పటిమ ఉంటే రాబోయే రోజుల్లో విద్య, ఉద్యోగ అవకాశాల సాధనలో రాణించగలరని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి మాట్లాడుతూ.. ఇలాంటి చక్కని కార్యక్రమాలు విద్యార్థులకు ఇంగ్లీషు పట్ల భయ సందేహాలు పోగొట్టి చక్కని పరిజ్ఞానాన్ని సమకూర్చగలవని ఆశా భావం వ్యక్తం చేశారు. అలాగే 'వాట్ మి యార్, ఓపన్ దలాక్, జీన్స్, ఉయ్యాల జంపాల, హుష్లా-2, రేసుగుర్రం, కౌన్‌బనేగా బూమ్రా, సాహు కట్టప్ప - బాహుబలి' తదితర ఫన్నీగేమ్స్ విద్యార్థులను ఎంతగానే అలరించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు క్షణం తీరిక లేకుండా విద్యా విధానంలో గడుపుతున్నారని, ఇలాంటి వేడుకలు మానసిక ఉత్సాహాన్ని, శక్తి సామర్థ్యాలను పెంచుతాయని తెలిపారు. ఇలాం టి కార్యక్రమాలు నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఎన్ని భాషలు నేర్చుకున్నా... తెలుగు భాష ను, సంస్కృతిని మర్చిపోకూడదని సూచించారు. విద్యార్థులకు విద్యతోపాటు సంస్కృతి, సంప్రదా యాలతో వినోదాన్ని అందిస్తున్న మాంటిస్సోరీ పాఠశాల ఉపాధ్యాయులు అభినందనీయులన్నారు. మూడో రోజు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


వింటర్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచు పి. జయరాముడు


సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు


డప్పుల నృత్యం చేస్తున్న విద్యార్థినులు

## భకులతో కిటకిటలాడిన దేవాలయాలు

### ఘనంగా జరుపుకున్న నూతన సంవత్సర సంబురాలు

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి1,మనంన్యూస్ః వనపర్తి జిల్లాలో నూతన సంవత్సర సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం నుండి ప్రజలు కేకులు, మిఠాయిలు, నూతన వస్త్రాల కోసం షాపుల్లో బీజి బీజిగా గడిపారు. ఏడాది పాటు అటుపోట్లను ఎదుర్కొంటూ నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు, మంచిగా ఉండాలని కోరుకుంటూ రాత్రి 12గంటల వరకు సంబరాలను జరుపుకున్నారు. ఉదయం స్నానాలు చేసి నూతన దుస్తులు ధరించి ఆలయాలకు చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. జిల్లాలో నూతన సంవత్సర సంబరాల కోసం షాపులకు విద్యుత్ అలంకరణ చేశారు. వనపర్తి జిల్లాలోని శ్రీరంగాపురం, గోపాల్‌పేట మండలంలోని బుద్దారం గండి ఆంజనేయస్వామి దేవాలయం, వనపర్తిలోని శ్రీవెంకటేశ్వర దేవాలయం, చౌడేశ్వరి దేవాలయం, మెట్టుపల్లి సాయిబాబా ఆలయం, రాజనగరం అయ్యప్ప గుడి, కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజీ దగ్గర ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయం, చిట్యాల ఆంజనేయస్వామి దేవాలయాల్లో ప్రజలు దేవుడిని దర్శించుకునేందుకు వెళ్లారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. జిల్లాలో ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. వాహనాల తనిఖీని నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేశారు.


గోపాల్‌పేటలోని బుద్దారం గండి ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

## తెలంగాణ రాష్ట్రంలో
# ప్రజావ్యతిరేక పాలన

- **మాయల మరాఠి కేసీఆర్‌ను ప్రజాకోర్టులో దోషిగా నిలబెడతాం**
- **బీజేపీ జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి**

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి1,మనంన్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షులు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. వనపర్తి మండలం కిష్టగిరి గ్రామంలో బీజేపీ జెండా ఆవిష్కరణ అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు బాలరాజు ఆధ్వర్యంలో వివిధ పార్టీల కార్యకర్తలు 50 మంది బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదని, దళితుడికి ముఖ్యమంత్రి పదవీ ఇస్తాడన్నా కేసీఆర్ దళితులను మోసం చేశారని ఆయన ద్వుయబట్టారు. దళితులకు మూడు ఎకరాల భూమి, కేజీ టూ పీజీ, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధికరణ, లక్ష ఉద్యోగాల కల్పన వంటివి అనేక హామిలను అధికారంలోకి వచ్చాకా తుంగలో తొక్కారని ఆయన విమర్శించారు. 2018లో బీజేపీ కేసీఆర్ వైఫల్యాల మీద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. మాయల మరాఠి కేసీఆర్‌ను ప్రజాకోర్టులో దోషిగా నిలబెడుతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని తాజాగా జరిగిన హిమచల్‌ప్రదేశ్, గుజరాత్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. వరుసగా ఆరవ సారి గుజరాత్ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం చరిత్రను తిరగ రాయడమేనని కొనియాడారు. ప్రధానిమోధీ, బీజేపీ అధ్యక్షులు అమిత్‌షా సారధ్యంలో బీజేపీ 19 రాష్ట్రాలల అధికారంలోకి వచ్చిందని త్వరలో జరిగే త్రిపుర, మిజోరం, మెఘాలయ ఎన్నికల్లో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, బి.కృష్ణ, డి.నారాయణ, శ్రీశైలం, సీతరాములు, రామన్నగారి వెంకటేశ్వర్‌రెడ్డి, పెద్దిరాజు, సాయిరాం, మాదవరెడ్డి, గోర్లబాబురావు, కుమారస్వామి, సుమిత్రమ్మ, ఎ.కుమార్, మోహన్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, బొడ్డుపల్లి పరుశరామ్, బాశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**– ఈ నెల 3న పీయూలో సదస్సు**

**– పీయూ వూస్ ప్రిన్సిపల్ కుమారస్వామి**

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 1,మనం న్యూస్ః

మహనీయుల ఆశయ సదస్సు సందర్భంగా పీయూలో మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌లకు కొవ్వత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్. కుమారస్వామి, పీయూ జేఏసీ ఫౌండర్ చైర్మన్ ప్రకాశ్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాముడు, బీఎస్ఎష్ జిల్లా అధ్యక్షుడు పృద్విరాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజుకుమార్ పాల్గొని మహనీయులకు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాద్యాయురాలు సావిత్రిబాయి పూలే అని విద్యార్థి లోకానికి పరియం చేసి ఆమె త్యాగాలను చెబుతామన్నారు. యూనివర్శిటీలో ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల సంక్షేమం కోసం పాటు పడాల ని, అలాగే అగ్రవర్ణాల్లో నిరుపేదలకు మొత్తం సమాజానికి అవసరం అయ్యే రాజ్యాంగాన్ని తీర్చిదిద్దిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అన్నారు. పూలే, అంబేద్కర్ ఆశయసాధనకు ఈ నెల 2న 5కే రన్, మూడున సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల, నాయకులు ప్రతినిధిదులు శ్యామ్, వినోద్‌న, యాదయ్య, అనిల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



కొవ్వత్తులతో నివాళ్లు అర్పిస్తున్న పీయూ విద్యార్థి సంఘాల నాయకులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న వేముల సత్యశీలా సాగర్

**బిజినేపల్లిలోః**

సమాజంలో మహిళల్లో ఆత్మగౌరవంగా జీవించాలంటే చదివే ముఖ్యమని ఇందుకు ఉదాహరణ సావిత్రిభాయి పూలే అని బిసి సంక్షేమ సంఘం నాయకులు వేముల సత్యశీలా సాగర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే అన్నారు.రేపు సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల్లో చైతన్యం కల్గించిన గొప్ప వీరవనిత సావిత్రిభాయి పూలే అని పేర్కొన్నారు. రేపు నిర్వహించే జయంతివేడుకలకు ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుమ్మల అల్లోజీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



అరక్షిత బాలికల నిలయంలో మట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్‌ప్రిత్‌సింగ్



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యాలయ సిబ్బంది

నాగర్‌కర్నూల్ క్రైమ్,జనవరి01, మనంన్యూస్ః కొల్లాపూర్ చౌరస్తాలోని శ్రీ జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ (అరక్షత బాలికల) నిలయంలో నూతన సంవత్సరం సంధర్భంగా జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని బాలికలతో కే క్ కట్‌చేసి బాలికలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు ఉన్న తమదృష్టికి తేవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**అచ్చంపేటలో:**

నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భాంగా నియోజకవర్గ ప్రజలు 2018 సం॥లో అంత మంచి జరిగి సుకసంతోషలతో ఉండలని దేవలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయాలు అన్ని భక్తులతో కిటకిటలడాయి. ప్రతి ఒక్కరు హ్యాపి న్యూయార్ తెలుపుతు అలింగనం చేసుకున్నారు. కోత్త సంవత్సరంలోకి అడుగు పేట్టినందున స్వీట్స్‌ను తినిపించుకున్నారు. ఉమమాహేశ్వర అలయం కొండపైకి ప్రత్యేక ఆర్‌టిసి బస్సులను నడిపించారు. భక్తులకు ఇబ్బందులు కల్గకుండ అన్ని విదలుగా అలయ కమిటి చేర్మేన్ కందూరి సూధకార్ ప్రత్యేక ఎర్పాట్లు నిర్వహించారు. మన్ననూర్ గ్రామ సమీపంలో అటవి ప్రాతంలో ఉన్న లింగమయ్యస్వామి అలయనికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తిర్చుకున్నారు.

**గద్వాలలో:**

జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ విజయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 31 రాత్రి 12గంటల తర్వాత జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు కార్యాలయ సిబ్బందితో ఎస్పీ విజయ్ కుమార్ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి హాజరైన ఎస్పీకి సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ... స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీసీ హనీఫ్, పిఆర్వో సురేష్, గన్‌మెన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన సింగిరెడ్డి

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి1,మనంన్యూస్ః నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌కు వెళ్లి ముఖ్యమంత్రికి పుష్పాగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో ఎన్నో ఉన్నత పదవులు పొందాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు. అదే విధంగా వనపర్తి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ ఇంన్‌ఛార్జి కమీషనర్‌గా ఆర్డీవో లక్ష్మినారాయణ



ఆర్డీవో లక్ష్మినారాయణ

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 1,మనం న్యూస్ః

మహబూబ్‌నగర్ పట్టణంలో మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ ఇంచార్జి కమీషనర్‌గా ఆర్డీవో లక్ష్మినారాయణను భాధ్యతలు మంగళవారం నుండి చేపట్టనున్నారు. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కమీషనర్ భూక్యా దేవ్‌సింగ్‌నాయక్‌ను కలెక్టర్ సరెండర్ చేశారు. దేవ్‌సింగ్‌నాయక్‌పై అయిజ నగర పంచాయతీలో అవినీతి వ్యవహారమే ఇందుకు నిదర్శనం . అయిజలో ఇంచార్జి కమీషనర్‌గా పని చేసిన దేవ్‌సింగ్‌నాయక్‌కు అందులో పాత్ర ఉందన్న ఆరోపనలతో గత నాలుగు నెలల ముందు కొనసాగుతున్నాడు. అయిజ నగర పంచాయతీలో నిదుల వ్యవహారంతో తీవ్రంగా వివాదాస్పదమయ్యారు. ఇంతే రీతిలో రాజకీయ పలుకుబడిన సైతం లౌక్యంగా ఎదుర్కొంటు ముందకు వెళుతున్నా అయిజ నగర పంచాయతీ నిధుల వ్యవహారంతో వివాదస్పదమయ్యారు. నిధుల గల్లంతు ఆరోపనలను హైకోర్టులో కేసులను ఎదుర్కొనే పరిస్థితి తెచ్చుకొని సరెండర్ అయ్యారు. ఆయన స్థానంలో మంగళవారం నాడు ప్రస్తుతం మహబూబ్‌నగర్ డివిజన్ ఆర్డీవో లక్ష్మినారాయణ ఇంచార్జి కమీషనర్‌గా భాద్యతలు స్వీకరిస్తారు.


## రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలి



తిరుమలగిరి, జనవరి 1, మనం న్యూస్ : రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలని రైతుసమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ మూల అశోక్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎరువులను అధికమొత్తంలో వాడకుండా తక్కువ మోతాదులో వాడాలని సూచించారు. పిఏసియస్ ద్వారా జింక్ సబ్సిడీ లభిస్తుందని రైతులందరూ ఆధార్ కార్డు తీసుకొచ్చి పొందవచ్చని తెలిపారు. మట్టిని పరిశీలన చేయడం ద్వారా ఏ మోతాదులో వాడితే ఎక్కువ లాభదాయకంగా ఉంటుందో తెలియజేశారు.

## టీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

మద్దిరాల, జనవరి01మనం న్యూస్ : మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు యాకూబ్ ఆధ్వర్యంలో 50మంది టీఆర్ఎస్ కార్యకర్తలు తిరుమలగిరి మాజీ మార్కెట్ చెర్మన్ చెవిటి వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో పంపుల చంద్రయ్య, పాక రవిత తదితరులు పాల్గొన్నారు.


మ్యాచ్‌లో తలపడుతున్న తెలంగాణ పురుషుల జట్టు


మ్యాచ్‌లో తలపడుతున్న తెలంగాణ మహిళల జట్టు

# చండీగఢ్‌పై తెలంగాణ గెలుపు

- తెలంగాణ మహిళల జట్టు ఓటమి
- జాతీయ సీనియర్ కబడ్డీ

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: 65వ జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో చండీగఢ్‌పై తెలంగాణ జట్టు విజయం సాధించింది. సోమవారం గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన పురుషుల మ్యాచ్‌లో తెలంగాణ జట్టు 46-19 తేడాతో చండీగఢ్‌ను చిత్తు చేసింది. మ్యాచ్ ఆరంభంనుంచే చెలరేగి ఆడిన తెలంగాణ జట్టు సునాయసంగా ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. మరోమ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు 50-18 తో వెస్ట్ బెంగాల్‌ను చిత్తు చేసింది. ఇతర మ్యాచుల్లో కర్ణాటక 75-09తో విదర్భపై, కేరళ 49-35 తో ఒడిషాపై, గుజరాత్ 48-26తో జమ్మూ-కశ్మీర్‌పై, ఢిల్లీ 55-32తో జార్ఖండ్‌పై, ఉత్తర్‌ప్రదేశ్ 48-17తో బీఎస్ఎన్ఎల్‌పై రాజస్థాన్ 42-38తో ఢిల్లీపై విజయాలు సాధించాయి. మధ్యప్రదేశ్ 36-36తో పంజాబ్‌తో డ్రా చేసుకుంది.

మరోవైపు జరిగిన మహిళల విభాగం మ్యాచ్‌లో తెలంగాణ జట్టు ఓటమిని చవిచూసింది. ఇక్కడ వెస్ట్ బెంగాళ్ 42-27 తేడాతో తెలంగాణ జట్టుపై విజయం సాధించింది.


తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి

## తెలంగాణ-బిహార్ మ్యాచ్ డ్రా

తెలంగాణ-బిహార్‌ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇక్కడ జరిగిన పురుషుల మ్యాచ్‌లో తెలంగాణ 32-32 బిహార్‌లు పాయింట్లతో డ్రా చేసుకున్నారు. మొదటి అర్ధ బాగంలో భారీ ఆధిక్యంలో కనిపించిన తెలంగాణ జట్టు ద్వితీయ అర్ధ బాగంలో మాత్రం పేలవ ఆటతో నిరాశ పరిచింది. మ్యాచ్‌ను దూకుడుగా ఆరంభించిన తెలంగాణ జట్టు ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యాన్ని కనబర్చుతూ ముందుకు సాగింది. తొలి అర్ధ బాగం ఆట ముగిసే సమయానికి తెలంగాణ జట్టు 21-12 భారీ ఆధిక్యంతో ముగించింది. అనంతరం రెండో అర్ధ బాగం ఆటలో మాత్రం తెలంగాణ ఆటగాళ్ల చేతులు ఎత్తేశారు. తేరుకున్న ప్రత్యర్థి జట్టు తెలంగాణపై ఎదురుదాడికి దిగింది. దీంతో ఈ గేమ్‌లో భారీ తేడాతో వెనుకున్న బిహార్ జట్టు చివరికి తెలంగాణతో సమానంగా 32-32తో రెండో అర్ధ బాగంను ముగించింది. దీంతో ఇద్దరి మధ్య జరిగిన ఈ మ్యాచ్ తెలకుండా సమాప్తమైంది.



ప్రత్యేక వంటల పోటీని నిర్వహించిన

## ఫుడ్ బజార్ జెన్ నెక్ట్స్

హైదరాబాద్: ఫ్యూచర్ గ్రూప్‌కు చెందిన ప్రముఖ హైపర్ మార్కెట్ చెయిన్, బహుళ ప్రజాదరణ పొందిన ఫుడ్ బజార్ జెన్ నెక్ట్స్ రుచికరమైన వంటకాలను ఇష్టపడే వారి కోసం నైపుణ్యాలను ప్రదర్శించేందుకై ఒక అవకాశాన్ని కలిగిస్తు చెఫ్ వారెవాతో ప్రసిద్ధి చేందిన ప్రముఖ చెఫ్ సంజయ్ తుమ్మ న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన ఒక వంటల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించింది. పంజాగుట్టలోని ఫుడ్ బజార్ జెన్ నెక్ట్స్ వేదికగా ఈ పోటీలు జరిగాయి. అయితే ఈ పోటీల్లో 15 మంది పాల్గొనగా, మధురానగర్‌కు చెందిన శిల్ప మొదటి బహుమతి గెలుచుకున్నారు. రెండో బహుమతిని విజయ నిర్మల, మూడో బహుమతిని సుజాత గెలుచుకున్నారు.


అంబటి రాయుడు

## అంబటి రాయుడుకు పగ్గాలు

### సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీకు హైదరాబాద్ జట్టు ఎంపిక


అక్షత్ రెడ్డి


సిరాజ్

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ టి20 క్రికెట్ టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ కోసం హైదరాబాద్ జట్టును ఎంపిక చేశారు. సీనియర్ బ్యాట్స్‌మన్ అంబటి రాయుడుకు జట్టు పగ్గాలు అప్పజెప్పారు. విశాఖపట్నం వేదికగా ఈ టోర్నీ జనవరి 8 నుంచి 14 వరకు జరుగునుంది. 16 మందితో కూడిన జట్టును సోమవారం హెచ్‌సీఏ ప్రకటించింది.

**జట్టు వివరాలు:** 1) అంబటి రాయుడు (కెప్టెన్), 2) పి. అక్షత్ రెడ్డి (వైస్ కెప్టెన్), 3) తన్మయ్ అగర్వాల్, 4) బి. సందీప్, 5) ఎ.ఆశీశ్ రెడ్డి, 6) మహ్మద్ సిరాజ్, 7) ఎమ్. రవీ కిరణ్, 8) మెహదీ హస్సన్, 9) ఆకాశ్ భండారీ, 10) టి. రవీ తేజ, 11) సుమంత్ కొల్లా (వికెట్ కీపర్), 12) పి. రోహిత్ రెడ్డి (వికెట్ కీపర్), 13) పి. సాకేత్ సాయిరామ్, 14) ప్రజ్ఞయ్ ఓజా, 15) తనయ్ త్యాగరాజన్, 16) కార్తికేయ కాక్. **మేనేజర్:** డి. కిషన్ రావ్, **కోచ్:** జె. అరుణ్ కుమార్, **ఫిజియో:** భీషమ్ ప్రతాప్ సింగ్, **ట్రైనర్:** నవీన్ కుమార్ రెడ్డి, **విడియో అనాలిస్ట్:** సంతోష్.



## సేవాలాల్ గుడిని నిర్మించాలి

అమీర్‌పేట, జనవరి 1, మనం న్యూస్: జూబ్లీహిల్స్ డివిజన్‌లోని ఫిలింనగర్‌లో బంజారాల ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహరాజ్ గుడిని కట్టించాలని ఫిలింనగర్ 18 బస్తీలలోని గిరిజన సంఘం కోరింది. ఈ మేరకు సోమవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. వారి వినతికి స్పందించిన ఎమ్మెల్యే ఆలయ నిర్మాణానికి సహకారాన్ని అందజేస్తానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- అమ్మిక రంగయ్య గౌడ్

హిమాయత్‌నగర్,జనవరి01,మనం న్యూస్: మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అమ్మిక రంగయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీని కలిసి కేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమ్మిక రంగయ్యగౌడ్ బషీర్‌బాగ్‌లో విలేకరులతో మాట్లాడుతూ మాజీ సైనికులకు గత ప్రభుత్వాలు ఇళ్ల స్థలాలు చేటాయించినప్పటికిని లబ్ధిదారులకు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మాజీ సైనికులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.


ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న అమ్మిక రంగయ్య



## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

అమీర్‌పేట, జనవరి 1, మనం న్యూస్: రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఎం.ఎస్.ప్రసాద్‌రావు, వి.వి.రావు, శివప్రసాద్, సలీమ్ జావేద్, దస్తగిర్ ఖాన్, లక్ష్మణరావు, సుధాకర్, రమేశ్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగంలో పదవీ విరమణ సహజం

సూర్యాపేట, మనం ప్రతినిధి : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి వీరమణ సహజమని జిల్లా ఎస్పి ప్రకాశ్‌జాదవ్ అన్నారు. సోమవారం జిల్లాలో ముగ్గురు పోలీస్ అధికారులు పదవి వీరమణ పొందారు. జి. ప్రభాకర్ (సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ), గఫూర్ ఏఎస్ఐ (మోతె), జిలానీ ఏఎస్ఐ (తిరుమలగిరి)లను ఎస్పి ప్రకాశ్‌జాదవ్ ఘనంగా సత్కరించి వారు పోలీస్ వ్యవస్థకు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం వారికి అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి ఇస్మాయిల్, డిఎస్పిలు నాగేశ్వర్‌రావు, రమణారెడ్డి, ఎస్‌బిఐ రాఘవరావు, ఆర్ఐ శ్రీనివాసరావు, పోలీస్ సంఘం జిల్లా ప్రెసిడెంట్ రాంచందర్‌గౌడ్, అమర్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎస్ఐలుగా పదోన్నతి

సూర్యాపేట, మనం ప్రతినిధి : ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన నూతన ఏఎస్ఐలు సోమవారం జిల్లా ఎస్పి ప్రకాశ్‌జాదవ్‌ను మర్యాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ పదోన్నతి పొందిన వారిని అభినందించి పదవులతో పాటు బాధ్యతలు పెరుగాయని, దానికి అనుగుణంగా నిస్వార్థంతో విధులు నిర్వహించాలన్నారు. అప్పుడే సమాజ ంలోను, సహోద్యోగుల వద్ద గౌరవం పెరుగుతుందన్నారు. బాధ్యతగా, జవాబుదారిగా, పారదర్శకంగా పనిచే స్తూ ఉద్యోగధర్మం నిర్వర్తించాలని కోరా రు. నల్లగొండ జిల్లా నుండి ఏఎస్ఐలు గా పదోన్నతిపై వస్తున్న వారు బావుసి ంగ్, మల్సూర్, నర్సింహ్మారావు, వెంక టేశ్వర్లు ఈ కార్యక్రమంలో జిల్లా అధన పు ఎస్పి ఇస్మాయిల్, డిఎస్పిలు నాగేశ్వ ర్‌రావు, రమణారెడ్డి, ఎస్‌బిఐ రాఘవ రావు, ఆర్ఐ శ్రీనివాసరావు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు రాంచం దర్‌గౌడ్, అమర్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మండల కేంద్రంలో న్యూయర్ వేడుకలు

నడిగూడెం,జనవరి 01కెడిడి మనంన్యూస్ : మండల కేంద్రంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు ప్రజలు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం నుంచి చర్చీలు,గుడ్డలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించుకున్నారు.2018 సంవత్సరం తమ కుటుంబాలలో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.మండల ప్రజలకు మండల ముఖ్య నాయకులు చిల్లంచెర్ల సత్యనారాయణ, వెంకటనర్సయ్య, దున్నా శ్రీను, వీరాంజనేయులు, మొత్కూరి వెంకటరెడ్డి నాగన్న, సురేష్ ,సుధీర్ ,నాగయ్య, విజయ్ మండల పరిధిలో శుభాకాంక్షలు తెలిపారు.

## న్యూస్ స్కూల్‌లో ఘనంగా
# నూతన సంవత్సర వేడుకలు



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

నల్లగొండ టౌన్, జనవరి 1 మనం న్యూస్ : పట్టణంలోని న్యూస్ స్కూల్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థులు అనుకున్న లక్ష్యాల సాధన కోసం సరికొత్త ఆలోచనలతో ముందుకు పోవాలన్నారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయాలన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ గంట్ల పద్మ, ఆల్లుబెల్లి తిరుమలరెడ్డి, ఆల్లుబెల్లి స్పందన, పర్వత్‌రెడ్డి, ఫాతిమా, విజయలక్ష్మి, నిరూప, రవితేజ, రవి పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం

- **మహిళలకు ఉపాధి కల్పించిన ప్రభుత్వం**


కుట్టు మిషన్ కేంద్రాన్నిప్రారంభిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

నవాబ్‌పేట జనవరి 1,మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వంలో అభివృద్దికి ప్రతిష్ఠాత్మకంగా కృషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలు కూడా అభివృద్ధి చెందాలనే భావనతో గ్రామస్థాయిలో కుట్టు మిషన్ కేంద్రాలతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా శిక్షణ కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. మండల కేంద్రంలోని స్థానిక మహిళలకు ఉపాధి కల్పించేలా నెహ్రూ యువజన పథకం కింద కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఎంపీపీ శ్రీనయ్య, మాజీ ఎంపీపీ మాడెమోని నర్సింహులు, టీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని వాటిని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రతాప్, నాగిరెడ్డి, యాదయ్య, శేఖర్‌రె డ్డి, గోపాల్, సర్పంచ్ వీరప్ప, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలతో అవస్థలు పడుతున్న గ్రామస్థులు


గుంతలను తవ్వి మధ్యలో వదిలేసిన దృశ్యం

శ్రీరంగాపురం,జనవరి1,మనంన్యూస్: శ్రీరంగాపురం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనుల్లో భాగంగా ఆయా గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలనే సదుద్దేశంతో చేపట్టిన ఈ యొక్క పనులు గ్రామాలలో సీసీరోడ్లు, ఇతరాత్ర రోడ్లు గుంతలమయం చేసి పనులను ప్రారంభించకపోవడంతో తవ్విన గుంతలతో గ్రామాలలో వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ప్రతినిత్యం ఇలాగే జరుగుతుందని గ్రామస్తులు అంటున్నారు. తవ్విన గుంతలను పైపులైన్ ఏర్పాటు చేసి గుంతలను వెంటనే పూడ్చాలని లేకపోతే ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతాయని గ్రామస్తులు అంటున్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన నవాబ్‌పేట

**– భక్తిశ్రద్ధలతో మహాపడిపూజ**



నవాబ్‌పేట జనవరి 1మనం న్యూస్: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి మహాపడిపూజకు అయ్యప్ప నామస్మరణం మార్మోగింది. భక్తిశ్రద్దలతో నవాబ్‌పేట మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహాపడిపూజ నిర్వహించారు . అయ్యప్ప భక్తిభావాలను తిలకించడానికి మండల ంలో నుండి వివిధ గ్రామాల ప్రజలు భక్తులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ , వివిధ పార్టీల నాయకులతోపాటు భక్తులు అధికంగా రావడంతో నవాబ్‌పేట మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇది ఇలా ఉండగా నవాబ్‌పేట మండల కేంద్రంలోని ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు అయ్యప్ప పల్లకి సేవను ఊరేగింపుగా చేశారు. అనంతరం మహపడి పూజలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి దాతలు సహకారంతో భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనయ్య, జెడ్పీటిసి ఇందిరా శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మాడెమోని నర్సింహులు, మార్కెట్ చైర్మన్ రవీందర్‌రెడ్డి ఆంజనేయులు, గోపాల్, భాస్కర్, కర్ణకోట భాస్కర్, రాజేశ్, నర్సింహులు, మల్లేష్‌యాదవ్, వెంకటేష్, గురుస్వాములు, జంగయ్య, వెంకటేష్‌స్వామి, నర్సింహులు, తదితర భక్తులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మునగాల,జనవరి 01 మనంన్యూస్ : మునగాల మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.అర్ధరాత్రి 12 గంటల తర్వాత మండలంలో అన్ని దేవాలయాలు,చర్చిలలో పూజలు,ప్రార్థనలు నిర్వహించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా టిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్‌లను కట్ చేసి,మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో యంపిపి నల్లపాటి ప్రమీల, శ్రీనివాస్, జెడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు, వైస్ యంపిపి కాలె జయమ్మ,సామేల్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు కందిబండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లపాటి శ్రీనివాస్ ,మునగాల సర్పంచ్ బీమపంగు అక్కమ్మ, శంకర్, యంపిటిసి జైపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు దేవరంరామిరెడ్డి,నల్లపాటి నాగరాజు ఉపసర్పంచ్ ముత్త శ్రీను, లజ్జపల్లి నాగబాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యంపిటిసిలు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 4వ తేది నుండి 36 గంటల పాటు నిరాహార దీక్ష

నల్లగొండ టౌన్, జనవరి 1 మనం న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 270 సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4వ తేది ఉదయం నుండి 5వ తేది సాయంత్రం వరకు 36 గంటల పాటు తిప్పర్తి ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల ఎదుట నిరాహార దీక్ష చేస్తున్నట్లు ఆ పాఠశాల పేరెంట్స్ కమిటి అధ్యక్షులు గోలి ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. తాను చేస్తున్న దీక్షకు రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలుపాలని కోరారు.

## ఉపాధ్యాయుల నియామకాల క్యాలెండర్ ప్రకటించాలి

నల్లగొండ టౌన్, జనవరి 1 మనం న్యూస్ : ఉపాధ్యాయుల ప్రమోషన్, బదిలీ నియామకాల క్యాలెండర్‌ను వెంటనే ప్రకటించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో 2018 సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి సంవత్సరం 10 శాతం ఫీజును పెంచుతూ పోతున్నాయన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రైవేటు పాఠశాలలు పెంచుకోవచ్చని తిరుమలరావు కమిటి చేసిన సిఫార్సులు సరికావన్నారు. అధిక ఫీజులు పెంచడం వల్ల తల్లి దండ్రులపై అధిక భారం పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి ఫియార్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివేరు సత్యనారాయణ, నాయకులు బుచ్చిరెడ్డి, తోట నర్సింహ్మాచారి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక

### స్వచ్ఛందంగా స్వచ్ఛభారత్

వంగూరు, ( మనంన్యూస్ )జనవరి 01 : భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నిక మండల పరిధిలోని సర్వారెడ్డిపల్లి భవన నిర్మాణం సంఘంను సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులు స్వలబ్, కార్యదర్శి శంకర్; కమిటీ సభ్యులు కృష్ణ, జగన్, రమేష్, అశోక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ :**

భవన నిర్మాణ కార్మిక సంఘం సర్వారెడ్డి పల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శంకర్,శ్రీనివాస్, సి.అశోక, ఎ.రాములు, పి. రామచంద్రం, బి.రమణ, రూప్లా, పి. ఈదమయ్య , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చీకటి ప్రభుత్వాన్ని పోగొట్టింది టీఆర్ఎస్ ప్రభుత్వం

• హర్షం వ్యక్తం చేస్తున్న మండల రైతులు



మంత్రి లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

నవాబ్‌పేట జనవరి 1, మనం న్యూస్ః చాలా కాలంలోగా చీకటిలో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వాలు పూర్తిగా 24గంటల కరెంట్ ఇవ్వడంతో చీకటి ప్రభుత్వాన్ని పోగొట్టినట్టుగా ఉందని టీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నర్సింహులు, ఎంపీపీ శ్రీనయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో 24గంటల కరెంట్ విడుదల సందర్భంగా మంత్రి లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తిగా కుట్టుబడిపోయిన కుటుంబాలు ఇప్పుడు ప్రస్తుతం మంచిగా ఉండి రైతులకు చేరువగా ఉండేలా ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంటుందని అధికారులు, ప్రజాప్రతినిధులు, అభివృద్ధికి సహకరించి బంగారు తెలంగాణలో భాగం కావాలన్నారు. భవిష్యత్తులో ఇవే కాకుండా మరెన్నో పథకాలు తీసుకరావడానికి సీఎం కేసీఆర్ సిద్దంగ ఉన్నారని వారు తెలిపారు. పోమాల్ గ్రామ పంచాయతీ నుండి బైక్ ర్యాలి నిర్వహించారు. అనంతనం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు గోపాల్, శేఖర్‌రెడ్డి, రాధాకృష్ణ, ఆంజనేయులు, యాదయ్య, తిరుపతి తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో స్పోర్ట్స్ స్టోర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

# క్రీడలతోనే మానసిక, శారీరక దారుఢ్యం

## ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తిరూరల్, జనవరి01, మనంన్యూస్ : క్రీడలతో మానసిక, శారీరక దారుణ్యం పెంపొందుతుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కల్వకుర్తి నగర పంచాయతీ కేంద్రంలో సోమవారం స్పోర్ట్స్ స్టోర్‌ను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు దినచర్యలో భాగంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సమయానుకూలంగా క్రీడలు ఆడటంతో, వ్యాయామం చేయడంతో మెరుగైన ఆరోగ్యం పెంపొందడంతో పాటు, దేహ పుష్టి పెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి



అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



పంపింగ్ చేసే మోటర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**బిజినేపల్లి, జనవరి01, మనంన్యూస్:**

బిజినేపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప గుట్టలో సోమవారం అయ్యప్పస్వామి ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్బంగా అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి దైవచింతన అవసరమన్నారు. నీతి,నిజాయితీ గల అయ్యప్పస్వామి ప్రజలకు సేవాదృక్పదం గల బోధనలను అందించాలన్నారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంరతం కెఎల్ఐ కాల్వల ద్వారా శాయిన్‌పల్లి గ్రామానికి నీళ్ళు పంపింగ్ చేసే మోటర్లను ప్రారంభించారు. అనంతరం కాలువ పరివాహక ప్రాంతాలను పరిశీలించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఈయన వెంట మండలపార్టీ అధ్యక్షులు గంగనమోని కుర్మయ్య, ఎంపిపి ఎద్దుల రాములు, బిసిసిబి చైర్మన్ వెంకటస్వామి, శాయిన్‌పల్లి తిరుపతయ్య, వెంకట్‌రామ్‌రెడ్డి, శేఖర్‌రావు, టీఆర్ఎస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు అయ్యప్పస్వామి మహాపడిపూజ మహోత్సవం

**అమరచింత,జనవరి1,మనంన్యూస్:**

అమరచింత మండల కేంద్రంలో ఈనెల 3న అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో హరిహరిపుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అయ్యప్ప దేవాలయ కమిటీ నిర్వహకులు రాజు, గణేష్‌స్వామి, తిరుమలేష్, రాకేష్‌శెట్టి, తిరుమల ధినేష్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.అయ్యప్ప మహాపడిపూజ సందర్భంగా ఉదయం 6గంటలకు పల్లకిసేవ, కలషం ఉరేగింపు, పడిపూజ, కుంకుమార్చన, అభిషేకం, సహాస్త్ర కలషా అభిషేకం ప్రత్యేక పూజలను నిర్వహిస్తారని ఆ మహోత్సవానికి అయ్యప్ప స్వాములు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.




# క్రీడలు యువకుల్లో ఉత్తేజాన్నిస్తాయి

## టీపీసీసీ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి



గెలుపొందిన క్రికెట్ జట్టుకు సీల్డ్‌ను అందజేస్తున్న నాయకులు

గద్వాల, మనం ప్రతినిధి, జనవరి 01, మనం. న్యూస్ : క్రీడలు యువతీ, యువకుల్లో ఉత్తేజాన్ని, మానసిక ఉల్లాసాన్ని నింపుతాయని టిపిసిసి సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి తెలిపారు. ధరూర్ మండల పరిధిలోని చింతరేవుల గ్రామంలో 2018 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి సభ్యులు గడ్డం కష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి హాజరు అయ్యారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఇందు కోసం ప్రతి యువకుడు సైనికుని వలే పని చేయాలని కోరారు. ఎమ్మెల్యే డి.కె. అరుణ భరత సింహారెడ్డి ఆదేశానుసారం గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా రూ. 10వేలను, సీల్డ్‌ను అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, ఎన్ఎస్‌యుఐ నాయకులు వెంకటేష్, గ్రామస్తులు, యువతీ, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

